కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 5 అక్టోబర్ 2025 | 16 పేజీలు



## ఇసుక రీచ్ పరిశీలన



2లో

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎల్ఎండి ప్రాజెక్ట్ పూడిక తీత పనులలో భాగంగా టీజీఎండిసి వీసీ యండి భవేష్ మిశ్రా ఐఏఎస్ కొత్తపల్లి గ్రామంలోని ఇసుక రీచ్‌ను పనులను పరిశీలించారు.

# బీ ఫాం బెంగ..



**ఈటల ముఖ్య అనుచరులు బండి సంజయ్‌తో ములాఖత్..**

**బిజెపి పార్టీ నుండి ఈటల అనుచరులకు అవకాశం లేదన్న అనుమానంతో..**

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఆశ్రయించిన బిజెపి మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి..**

**యువతకు ప్రాధాన్యం.. కేంద్ర మంత్రి బండి సంజయ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడిన కొద్ది రాజకీయ పార్టీల నాయకుల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో రోజు రోజుకు ఉత్కంఠ నెలకొంటున్నది. అందులో భాగంగానే 2004 నుండి 2021 వరకు నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 20 సంవత్సరాల పాటు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది. రెండు సార్లు మంత్రిగా పదవుల్లో కొనసాగి ఏకచక్రదీపత్యం సాగించిన మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఇలాకలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పాగ వేసిండనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఈటల రాజేందర్ ఓటమిపాలు కావడంతో కలత చెందిన ఈటల సంవత్సర కాలం పాటు హుజురాబాద్ వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఆయనను నమ్ముకున్న అనుచర వర్గం తీవ్ర గందరగోళ పరిస్థితులకు గురైయ్యారు.


2లో

వార్త కథనానికి స్పందన

## చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిపై వేటు

**మానాల పీహెచ్‌సికి బదిలీ**

16లో



**- గెలుపు గుర్రాల వేటలో ప్రధాన పార్టీలు**

**- ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావాహులు**

**- ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు**

**- రిజర్వేషన్లపై హైకోర్టు విచారణపై ఉత్కంఠ**

### స్థానిక సంస్థల ఎన్నికలతో గ్రామాల్లో

# సందడి..

2లో

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఎంపిటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలను ఐదు దశల్లో నిర్వహించనున్నారు. దీనికి సంబందించి ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి గ్రామాల్లో ఎన్నికల వాతవరణం, ఎక్కడ చూసిన ఎన్నికల గురించి చర్చలు జరుగుతున్నాయి. ఆశావహులు రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరో వైపు ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తూ జాబితాలను తెప్పించుకుంటున్నాయి. ఎన్నికల బరిలో ఉండాలనుకున్న వారు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ప్రధాన పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అధికంగా ఎంపిటీసీ, జడ్పీటీసీ, ఎంపిపి స్థానాలను కైవసం చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నాయి. అలాగే గ్రామాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సర్పంచ్ పదవులను సైతం తమ పార్టీకి చెందిన నాయకులను గెలిపించుకోవాలని వ్యూహాలను రచిస్తున్నారు. ఎక్కడెక్కడ ఎవరు పోటీ చేస్తే గెలుస్తారనే అంశంపై పార్టీ నేతలతో ఆయా పార్టీలు నివేదికలను సిద్దం చేసుకుంటున్నాయి. ఎంపిటీసీ, జడ్పీటీసీ టికెట్ల కోసం ముఖ్య నేతలను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## తెలంగాణ ప్రజలను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



2లో

**అవినీతిలో కూరుకు పోయిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

**జిల్లాలో కమలం జెండా ఎగురవేయబోతున్నాం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఘోరంగా మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వృద్దులు, వితంతువులు, మహిళలు, యువతను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని విమర్శించారు.

# బీ ఫాం బెంగ..

**ఈటల ముఖ్య అనుచరులు బండి సంజయ్‌తో ములాఖత్..**

**బిజెపి పార్టీ నుండి ఈటల అనుచరులకు అవకాశం లేదన్న అనుమానంతో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఆశ్రయించిన బిజెపి మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి..**

**యువతకు ప్రాధాన్యం.. కేంద్ర మంత్రి బండి సంజయ్**

మొదటిపేజీ తరువాయి

గ్రామాలలో, పట్టణాలలో ఆయన అనుచరులకు ఎదురవుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వారి వారి ఉనికిని కాపాడుకునేందుకు కొంతమంది నేతలు కాంగ్రెస్‌గూటికి చేరగా, మరికొంత మంది బిఆర్ఎస్ గూటిలోకి వెళ్లిపోయారు. మిగిలిన వారు ఈటల రాజేందర్ వెంట ఉండి, సంవత్సర కాలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన ఆశీస్సులతో ఎదన్న స్థానం లభిస్తుందన్న ఆశతో ఉన్న వారికి భారతీయ జనతా పార్టీ తరుపున సుస్థిరమైన భరోసా లేకపోవడంతో ఆరుమాసాలుగా ఊగిసలాడుతున్నారు. దీనికి ప్రధాన కారణం మాజీ మంత్రి ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ల మధ్య ఎలాంటి అరమలికలు చోటు చేసుకున్నాయో..? ఎక్కడ సత్సంబంధాలు బెడిసికొట్టాయో..? ఈ లోకానికి తెలియదు. బిఆర్ఎస్ పార్టీ ఈటల రాజేందర్ బయటకు వచ్చిన తరుణంలో తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అప్పటి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌కుమార్, ఈటల రాజేందర్‌కు రెడ్ కార్పేట్ పర్చారు. ఆ తదుపరి పరిణామాలు ఏం జరిగాయో..? వారిద్దరి అంతరాత్మలకే తెలుసునని ఓట్లేసిన నియోజకవర్గ ప్రజలకు ఈ రోజు వరకు దోహదపడలేదు. గత మూడు మాసాల క్రితం హుజురాబాద్ మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఈ నియోజకవర్గంలో తనకు జరిగిన పలు అంశాలను లెవనెత్తి, తన ఆవేదన వ్యక్తం చేసారు. తనకు మెజార్టీ తగ్గే విధంగా పలువురు అడ్డుపడ్డారని సూటిగా తేల్చిచెప్పారు. అలాంటి వారు వ్యక్తిగతంగా అడ్డుకోవాలే తప్ప.. తల్లిలాంటి జాతీయ పార్టీకి ద్రోహం చేసినవారికి భవిష్యత్తులో పార్టీ పరంగా ఎలాంటి అవాకాశాలు ఉండవని ఆయన తేల్చిచెప్పడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో పెద్ద దుమారమే రేగింది. అనంతరం హైద్రాబాద్ శామీర్పేట్‌లో ఈటల రాజేందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇష్టాగోష్టిగా మాట్లాడిన కార్యక్రమంలో బికేర్‌ఫుల్ నా కొడుకా..? అంటూ అక్కడి చేసిన వ్యాఖ్యలు భారతీయ జనతా పార్టీలో పెద్ద కుంపటి రాజేసి, నేటికి అది పొగ చూరుతునేఉంది.

**ఈటల ముఖ్య అనుచరులు.. బండి సంజయ్‌తో ములాఖత్..**

స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడ్పిటిసి జెడ్పిచైర్మన్ పదవులకు పార్టీని నమ్ముకుని, పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రజల్లో మంచి పేరున్న వారికి భారతీయ జనతా పార్టీ కమిటీల పెద్దలు ప్రజాభిప్రాయాలు సేకరించి, గెలుపు గుర్రాలకు హుజురాబాద్ నియోజకవర్గంలో తన చేతుల మీదుగానే పార్టీ భిఫాంలు అందజేసి, వారిని గెలిపించుకుంటానని, గెలుపొందిన వారికి అబివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానని బండి సంజయ్ కొద్దినెలల క్రితమే తేల్చిచెప్పడంతో బిజెపి పార్టీ శ్రేణులలో ఉత్సాహం ఉరకలు వేస్తుంది. మాజీ మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అనుచరులు హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల నుండి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వారు కావడంతో ఆయన ద్వారా ఇప్పటికే వందలాది మంది నాయకులు, పోటిచేసే ఉత్సాహవంతులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసి విన్నవించుకున్నారు. కలిసిన వారిలో రహస్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ఉండడం కొసమెరుపు. ఇది ఇలా ఉండగా,..5-6 రోజుల క్రితం కమలాపూర్ మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఈటల రాజేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో అక్కడికి వచ్చిన నియోజకవర్గ నేతలు ఎంపిటిసి, జెడ్పిటిసి భిఫాంలపై ఈటలను అడగగా, నమ్మకం ఉన్నవారు పార్టీలో నా వెంట ఉండండి. నమ్మకంలేని వారు వేరే దారి చూసుకోండి.. అన్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. బిజెపి పార్టీ నుండి బిఫాంలు లభించని పక్షంలో " ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ " పార్టీకి సంబంధించిన సింహాగుర్తు ఇస్తానని అన్నట్లు అక్కడ జరిగిన ఈటల వ్యాఖ్యలపై బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ బిఏపి నాయకులు ఇటీవల కరీంనగర్‌కు వచ్చిన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్‌రావుకు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. దీనితో ఈటల అనుచరుల్లో భిఫాంలు ఇక వస్తాయో..? రావో అన్న బెంగతో ఐదు మండలాల నుండి నేతలు, రహస్యంగా కరీంనగర్‌కు వెళ్లి జిల్లా బిజెపి అధ్యక్షునితో పాటు కేంద్రమంత్రి బండి సంజయ్‌తో ములాఖత్ అవుతున్నారు. అందులో భాగంగానే శనివారం కమలాపూర్ మండలానికి చెందిన ఈటల రాజేందర్ ముఖ్య అనుచరుడు మాజీ జెడ్పిటిసి వలిగే సాంబరావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్‌లు మరికొంత మంది నేతలు కరీంనగర్‌కు వెళ్లి కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో రహస్య మంతనాలు జరిపినట్లు ప్రభాతవార్తకు పక్కా సమాచారం అందింది. ఈ బేటిలో సాంబరావు, కమాలాపూర్ జెడ్పిటిసి స్థానం బిసి మహిళాకు రిజర్వేషన్ ఖరారుకాగా, తన భార్య లక్ష్మికి బిజెపి అభ్యర్థిగా భిపాం ఇచ్చి ఆశీర్వదిస్తే.. కమలాపూర్ మండలంలో సర్పంచ్, ఎంపిటిసి స్థానాలలో భారతీయ జనతా పార్టీని అత్యధిక స్థానాలలో గెలిపించుకుంటామని సాంబరావు ప్రాదేయపడడం. మీ అనుచరుడిగానే కొనసాగుతానని హామీ ఇవ్వడంతో సాంబరావు భార్య లక్ష్మికి జెడ్పిటిసి భిఫాం ఖరారు అయినట్లు సమాచారం.

**యువతకు ప్రాధాన్యం.. కేంద్ర మంత్రి బండి సంజయ్**

దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ, జిల్లాలో కానీ, నియోజకవర్గంలో కానీ భారతీయ జనతా పార్టీలో గ్రూప్‌లు, వర్గాలు ఉండవని, వాటితో సంబంధం లేదని, మాకు ఉన్నది బిజెపి వర్గం మాత్రమేనని బండి సంజయ్ తేల్చిచెప్పినట్లు సమాచారం. రేపు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిదిలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ కోసం పనిచేసే యువతకు అత్యధిక ప్రాదాన్యత, గుర్తింపు ఇస్తామని దేశానికి నేటి యువత అవసరమని, యువత రాజకీయాల్లోకి రావాలని, బిజెపి పార్టీ ఆశిస్తున్నది. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇచ్చి, వారికి భిఫాంలు ఇచ్చి వారిని గెలిపించుకుంటామని వారి ప్రాంతాల అభివృద్ధికి గెలిచిన తర్వాత మరింత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం జరిపిన సర్వేలో బిజెపి పార్టీ గెలుపు పక్కా అని, సమాచారం తమకు ఉన్నట్లు బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా కరీంనగర్ పాత జిల్ల వ్యాప్తంగా బిజెపి పార్టీ శ్రేణుల సమిష్టి కృషితో విజయం సాధిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కమలాపూర్ మండలం నుండి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సాంబరావు మరికొంత మంది పోయిన దారిలోనే నియోజకవర్గంలోని బిజెపి శ్రేణులు కరీంనగర్‌కు బండి ఆశీస్సుల కోసం లైన్ కట్టినట్లు సమాచారం. ఏదిఏమైన బండి సంజయ్‌కుమార్ చేతుల మీదుగానే హుజురాబాద్ నియోజకవర్గంలో భిఫాంలు గెలుపొందే వారికి ఇవ్వడం జరుగుతుందని విశ్వాసనీయ సమాచారం. దీనితో ఈటల రాజేందర్ వెంట ఉన్న బిజెపి పార్టీ శ్రేణులు దిక్కుతోచని స్థితిలో ఊగిసలాడుతున్నారు. ఈటల అనుచరులకు బిజెపి పార్టీ భిఫాంలు వస్తాయా..? ఆల్ ఇండియా ఫార్వర్ట్ బ్లాక్ పార్టీ భిఫాంలు వస్తాయా..? వేచిచూడాల్సిందే.



# ఇసుక రీచ్ పరిశీలన.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎల్ఎండి ప్రాజెక్ట్ పూడిక తీత పనులలో భాగంగా టీజీఎండిసి వీసీ యండి భవేష్ మిశ్రా ఐఏఎస్ కొత్తపల్లి గ్రామంలోని ఇసుక రీచ్ ను పనులను పరిశీలించి ప్రభుత్వ పరంగా అన్ని అనుమతులతో ప్రభుత్వ పరంగా విధి విధానాలకు లోబడి పని చేయాలని ఎమోట్ డ్రెడ్జింగ్ ప్రవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మైనింగ్ ఏజీ వెంకటేశ్వర్లు టీజీఎండిసి కరీంనగర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హెచ్. వినయ్ కుమార్ పెద్దపెల్లి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజు ఇరిగేషన్ ఎస్సీ పెద్ది సురేష్ స్థానిక ఏంఆర్వో కర్ర శ్రీనివాస్ రెడ్డి అలాగే రెవెన్యూ, ఇరిగేషన్ మైనింగ్ టీజీఎండిసి అధికారులు పాల్గొన్నారు..

# తెలంగాణ ప్రజలను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**అవినీతిలో కూరుకుపోయిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

**జిల్లాలో కమలం జెండా ఎగురవేయబోతున్నాం**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఘోరంగా మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వృద్దులు, వితంతువులు, మహిళలు, యువతను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని, అక్రమకేసులు పెట్టి బిజెపి కార్యకర్తలను జైళ్ళకు పంపుతున్నారని ఆగ్రహించారు. బిసిలపై కపటప్రేమను కురిపించి రిజర్వేషన్ల అంశానికి ఎగనామ పెట్టారని, బిసిల నుండి వచ్చే ప్రతిఘటనను తప్పించుకోవడానికే పార్టీలో బిసిల రిజర్వేషన్ల నాటకానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ చేతుల్లో దేశం సురక్షితంగా ఉందని, భారత్ వైపు శత్రుదేశాలు కన్నెత్తి చూడటానికే భయపడే పరిస్థితి తెచ్చారని, మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే దేశాన్ని బలమైనశక్తిగా నిలబెట్టాయని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లాలో అత్యధిక సర్పంచి, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు మీస అర్జునరావు, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్, నల్లా మనోహరరెడ్డి, గంట రమణారెడ్డి, మేరుగు హనుమంతు గౌడ్, చిలారపు పర్వతాలు, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, కడారి అశోక్ రావు, కోమల్ల మహేష్, కన్నం అంజయ్య, గుర్రాల వీరేశం, అమరగాని ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలతో గ్రామాల్లో సందడి....

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 04, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు అమలు చేస్తూ జిఓ జారీ చేయడంతో చాల మంది నాయకుల ఆశలు ఆవిరి అయ్యాయి. మహిళలకు రిజర్వేషన్‌లు ఖరారు కావడంతో నాయకులు వారి సతీమణులను, కోడళ్లను ఎన్నికల బరిలో ఉంచేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం దసరా పండుగ నుంచి కనిపిస్తోంది. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయనునన్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటినుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతో రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబందనల ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలి. మొదటి విడతలో బోయినపల్లి మండలంలో 11 స్థానాలు, 60 పోలింగ్ కేంద్రాలు, చందుర్తిలో 10 స్థానాలు, 54 పోలింగ్ కేంద్రాలు, రుద్రంగిలో 5 స్థానాలు, 27 పోలింగ్ కేంద్రాలు, వేములవాడ అర్బన్‌లో 6 స్థానాలు, 36 పోలింగ్ కేంద్రాలు, వేములవాడ రూరల్‌లో 7 స్థానాలు, 40 పోలింగ్ కేంద్రాలు, కోనరావుపేటలో 12 స్థానాలు, 70 పోలింగ్ కేంద్రాలు, ఇల్లంతకుంటలో 14 స్థానాలు, 90 పోలింగ్ కేంద్రాలు మొత్తం 65 స్థానాలు, 377 వార్డులు పోలింగ్ కేంద్రాలు రెండో విడత ఎంపిటిసీ, జడ్పీటిసీ స్థానాలు తంగళపల్లి 14 స్థానాలు, 77 పోలింగ్ కేంద్రాలు, ఎల్లారెడ్డిపట 13 స్థానాలు, 85 పోలింగ్ కేంద్రాలు, వీర్నపల్లి 5 స్థానాలు, 26 పోలింగ్ కేంద్రాలు, ముస్తాబాద్ 13 స్థానాలు, 75 పోలింగ్ కేంద్రాలు, గంభీరావుపేట 13 స్థానాలు 69 పోలింగ్ కేంద్రాలు మొత్తం 58 స్థానాలు, 332 వార్డులు, పోలింగ్ కేంద్రాలున్నాయి. రెండో విడతలో నిర్వహించనున్న గ్రామ పంచాయితీల స్థానాలు గంభీరావుపేట 22 జిపీలు, వార్డులు పోలింగ్ కేంద్రాలు 202, తంగళపల్లి 30 జిపీలు, 202 వార్డులు పోలింగ్ కేంద్రాలు, ముస్తాబాద్ 22 జిపీలు, 202 వార్డులు పోలింగ్ కేంద్రాలు, ఇల్లంతకుంట 35 జిపీలు294 వార్డులు పోలింగ్ కేంద్రాలు, కోనరావుపేట 28 జిపీలు 238 వార్డులు పోలింగ్ కేంద్రాలు మొత్తం 137 జిపీలు, 1188 వార్డులు, పోలింగ్ కేంద్రాలు మూడో విడతలో వేములవాడ అర్బన్ 11 జిపీలు, 104 వార్డులు పోలింగ్ కేంద్రాలు రుద్రంగి 10 జిపీలు 86 వార్డులు పోలింగ్ కేంద్రాలు, చందుర్తి 19 జిపీలు 174 వార్డులు పోలింగ్ కేంద్రాలు, వేములవాడ రూరల్ 17 జిపీలు146 వార్డులు పోలింగ్ కేంద్రాలు బోయినపల్లి 23 జిపీలు, 212 వార్డులు పోలింగ్ కేంద్రాలు వీర్నపల్లి 17 జిపీలు 132 వార్డులు పోలింగ్ కేంద్రాలు, ఎల్లారెడ్డిపేటలో 26 జిపీలు, 226 వార్డులు పోలింగ్ కేంద్రాలు మొత్తం 123 పంచాయితీలు, 1080 వార్డులు పోలింగ్ కేంద్రాలున్నాయి. స్థానిక ఎన్నికలను ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికలు రెండు విడతల్లో గ్రామ పంచాయితీ ఎన్నికలు రెండు, మూడో పేజ్‌లో రెండు విడతల్లో నిర్వహించనున్నారు. జిల్లాలోని మొత్తం 260 గ్రామ పంచాయితీల స్థానాలకు, 2268 వార్డు సభ్యుల స్థానాలకు, 12 జడ్పీటిసీలు, 123 ఎంపిటిసీల కోసం ఈనెల 9న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. రిజర్వేషన్‌లు కలిసి వచ్చిన నాయకులు ఉత్సాహంగా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటుండగా రిజర్వేషన్‌లు తారుమారు అయిన చోట్ల నాయకుల సతీమణులు, కోడళ్లను ఎన్నికల బరిలోకి దించనున్నారు. ప్రధానంగా ఈ నెల 8న బిసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ ఉండడంతో ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం జారీ చేసిన రిజర్వేషన్ల అమలు జరుగుతాయా....? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లేని పక్షంలో పాత రిజర్వేషన్లు అమలు చేస్తారా, ఎన్నికలు జరుగుతాయ వాయిదా పడుతాయా అని చర్చలు కూడ సాగుతున్నాయి. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ఆశవాహుల సందడి మాత్రం జోరుగా కనిపిస్తోంది.

# భూ తగాదాలతో అన్నపై తమ్ముళ్ల హత్యాయత్నం



మానకొండూర్: ప్రభాతవార్త:

మానకొండూర్ మండలం వన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని (కొత్తపల్లి) లో భూమి తగాదాలతో స్వంత అన్నపై ఇద్దరు తమ్ముళ్లు పదునైన ఇనుప ఆయుధంతో దాడి చేసి హత్యాయత్నం చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు..కొత్తపల్లి గ్రామానికి చెందిన బోయిని కొమురయ్య(45) శనివారం తెల్లవారు జామున పాలు పితకడానికి పొలం వద్దకు తన బైక్ పై వెళ్తుండగా దారిలో చెట్టు చాటున కాపుగాసి కొమురయ్యపై అతని తమ్ముళ్లు బోయిని అంజయ్య,బోయిని లక్ష్మణ్ లు జంతువులను వేటాడే పదునైన ఇనుప ఆయుధంతో వెనుక నుండి వీపులో దాడి చేశారు.దాడి జరిగిన సమయంలో కొమురయ్య దాడిని గమనించి కేకలు వేయడంతో దాడి చేసిన ఇద్దరు పరార్ అయ్యారు.కొమురయ్య వీపుపై తీవ్ర రక్త గాయాలతో కుప్పకూలాడు.ఇనుప ఆయుధం కొమురయ్య వీపులో గుచ్చుకుని అలాగే ఉండిపోయింది.కుటుంబ సభ్యులు కొమురయ్యను హుటా హుటిన కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు కొమురయ్య వీపులో నుండి ఇనుప ఆయుధాన్ని తొలగించి చికిత్స అందించారు.భూమి తగాదాలతోనే కొమురయ్యపై దాడి చేసినట్లు బాధితుని భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సిఐ సంజీవ్ తెలిపారు.

# స్థానిక పోరుకు సై అంటున్న యువత, ?

ఎన్నికల్లో పోటీకి ఆశావాహుల ఉత్సాహం

ఎండపల్లి ప్రభాతవార్త:




మండలంలో స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీ ఎన్నికలకు పల్లెల్లో సందడి ఎక్కువైంది. ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకటించిన అనంతరం రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో,ఆశావాహులు పల్లెల్లో హడావిడి చేస్తున్నారు. ఈసారి ముఖ్యంగా, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ జాతీయ పార్టీలలో పోటీ ఎక్కువగా ఉండడం అలాగే ప్రాంతీయ పార్టీల నుండి స్వతంత్ర అభ్యర్థులు నుండి పలువురు పోటీలో ఉండటం విశేషం కాని జాతీయ పార్టీల ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్లకు తీవ్రమైన పోటీ ఉండే అవకాశం ఉంది. గ్రామపంచాయతీలో సైతం పార్టీ అభ్యర్థులను టికెట్ లేకుండా బలపరచాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించడంతో ఒక్కొక్క గ్రామానికి ఐదు నుండి పది మంది వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ లకు పోటీ పడుతున్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారం లో ఉండడంతో అత్యధిక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు వచ్చే అవకాశం ఉండడం, అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఎలాగైనా గెలవచ్చని ఆలోచనలో పోటీదారులు ఆశపడుతున్నారు. మండలంలో పలువురు నాయకులు తమకు అనుకూలంగా వచ్చిన రిజర్వేషన్ ఉన్నచోట పోటీకై ప్రయత్నాలు చేస్తున్నారు. జెడ్పిటిసి ఎస్సీ మహిళా కు రావడం అలాగే , జిల్లా జడ్పీ చైర్మన్ జనరల్ మహిళా రిజర్వు కావడంతో మండలంలో గెలిచిన వారే జడ్పీ చైర్మన్ కు కీలకంగా మారే అవకాశం ఉన్నందున ఇక్కడ పోటీ చేయడానికి చాలా అభ్యర్థులు ముందుకు వస్తున్నారు. పలువురు చర్చించుకుంటున్నారు. అంతేగాక అత్యంత సమీప వ్యక్తులు జెడ్పీటీసీగా టికెట్ ఇవ్వాలని పలువురు మంత్రి,నాయకుల వెంట పడుతున్నారు. ఇప్పటినుండే టికెట్ కోసం పలువురు నాయకులు మంత్రి,మండల అధ్యక్షులు వెంట తిరుగుతూ నానా తంటాలు పడుతూ, గ్రామాల్లో సైతం తమ క్యాడర్ నిలుపుకోవడానికి ఓటర్లను మచ్చిక చేయవలసి వస్తుంది. ఈసారి పల్లె రాజకీయ ముఖచిత్రం బాగా మారిపోయింది. ఎన్నికల్లో పోటీకి యువతరం తహతహలాడుతోంది.సర్పంచ్ పదవిపై పెద్ద సంఖ్యలో యువ నేతలు కన్నేశారు. రాజకీయ భవిష్యత్తుకు తొలి అడుగుగా భావించే సర్పంచ్ కుర్చీని స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. రిజర్వేషన్లు కూడా కలిసి రావడంతో చాలా మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని యత్నిస్తున్నారు. సర్పంచ్‌గా గెలవాలంటే గ్రామంలో పట్టు పెంచుకోవాలన్న భావనతో ఇప్పటికే చాలా మంది సేవా కార్యక్రమాలు ప్రారంభించారు.. తమ సన్నిహితులు, నమ్మకస్తులను కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. తనకే మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు, గ్రామంలో సేవా కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఎవరైనా చనిపోతే లేకపోతే అనారోగ్యంతో బాధ పడుతుంటే వాళ్ల ఇళ్లకు వెళ్లి పరామర్శించడం, ఆర్థికంగా ఎంతో కొంత సహాయం చేయడం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా అక్కడ వాలిపోయి హడావుడి చేస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయస్థానాలు వెలువరించే తీర్పు కోసం ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది

# మండలంలో కాషాయ జెండాను ఎగురవేద్దాం

బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను, టీఆర్ఎస్ అవినీతి పాలనను ప్రజలకు వివరించి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాషాయపు జెండా ను ఎగురవేయాలని శనివారం కొత్తపల్లి లో జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో తీర్మానం చేసుకొని కార్యకర్తలకుపిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఆశావాహు లతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి హాజరైన ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీలు చేసిందేమిలేదని విమర్శించారు. 2014లో కేంద్రం లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని వారు తెలిపారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచాయతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. పార్టీల పై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు.డబుల్ బెడరూమ్ ల మంజూరు లో ప్రతీ గ్రామం లో పేద ప్రజనీకానికి చాలా వివక్ష జరిగిందని పేర్కొన్నారు.పెన్షన్ ల మంజూరు గురించి ప్రభుత్వం మర్చిపోయిందని ఆరోపించారు. గ్రామాల్లో కేంద్ర మంత్రి నిధుల ద్వారా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీజేపీ ప్రజలు ఆదరిస్తున్నారని ఇందుకు లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలన్నారు. జరగబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలని తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మద్యం సేవించి వ్యక్తి మృతి

ప్రభాతవార్త-పెద్దపల్లి:



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కోడూరి రాజేశం 35 ఏళ్ల కరీంనగర్ లో ప్రైవేట్ ఎలక్ట్రీషన్‌గా పనిచేసుకుంటూ జీవించేవాడు భార్య చనిపో వడంతో చొప్పదండికి చెందిన సౌందర్యను 2024లో వివాహం చేసుకున్నాడు ఇటీవల రాజేశ్ మామ చొప్పదండిలో మృతి చెందడంతో అక్కడికి తాగి అని ఎలిగేడుకు తీసుకువచ్చాడు పండగ రోజు బయటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య సౌందర్య ఎలిగేడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వెతికగా ఎలిగేడు లోని ఉన్ని కేంద్రంలో మృతి చెంది ఉన్నాడు సౌందర్య ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎలిగేడు ఎస్సై మధుకర్ ఎస్సైవ్రో రామచంద్రములు తెలిపారు.

## కారు ధ్వంసం కేసులో నిందితుడిపై కేసు నమోదు

ప్రభాతవార్త కోనరావుపేట:

కోనరావుపేట మండలంలోని వట్టిమల్ల (గొల్లపల్లి) గ్రామంలో కారు ధ్వంసం చేసి లక్ష రూపాయల నష్టం కలిగించిన ఘటనపై కోనరావుపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఈనెల 2న వట్టిమల్ల గ్రామానికి చెందిన బండ రవి, అనే వ్యక్తి కారు ధ్వంసం చేసిన అదే గ్రామానికి చెందిన మెడుదుల కార్తీక్, అనే వ్యక్తి కారును ధ్వంసం చేశాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. కె. ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసినట్లుఎస్సై తెలిపారు.

## మేకల మందపై గుర్తుతెలియని జంతువు దాడి

రెండు మేకలు మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం గాజులపల్లి గ్రామంలో గుర్తుతెలియని జంతువు దాడిలో మరో మేకల మందపై దాడితో రెండు మేకలు మృతి చెందాయి దీంతో ఒకే గ్రామంలో రెండు రోజుల వ్యవధిలోనే 9 గొర్రె పిల్లలు రెండు మేకపిల్లలు మృత్యువాత పడ్డాయి. పశ్చిమ రాజేశం మేకల మందపై శుక్రవారం రాత్రి గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో రెండు మేకపిల్లలు మృతి చెందాయి. బుధవారం రాత్రి గంగుల కనకయ్య గొర్రె మందపై గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో 9 గొర్రె పిల్లల పీకలు కొరికి చంపాయి. ఒకే గ్రామంలో గుర్తుతెలియని జంతువు దాడి చేయడంతో గ్రామస్తులు పాడి రైతులు భయాందోళన చెందుతున్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన మాటేటి శేఖర్ (40) గ్రామంలో మీసేవ సెంటర్ నిర్వహణ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రోజు ఊరి చివరన పొలాలలో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు.గత నాలుగు సంవత్సరాల నుండి తీవ్ర అనారోగ్యంతో పిట్స్ వ్యాధితో బాధపడుతూ ఎన్ని మందులు వాడినా తక్కువ కావడం లేదని జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం రోజున గడ్డి మందు త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలపడంతో మృతుని కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేయగా శనివారం రోజు ఉదయం చికిత్స పొందుతూ మృతుడు చనిపోయినాడు అని శేఖర్ భార్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మండల ఎస్.ఐ రాజు తెలిపారు.

# ఆర్ఎస్ఎస్ పథ సంచలన్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**





రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం కోరుట్ల నగరంలో పథ సంచలన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పథ సంచలన్ ర్యాలీ పట్టణంలోని కళాశాల మైదానంలో ప్రాంతంలో గల దుర్గామాత టెంపుల్ నుండి నంది చౌక్, కార్గిల్ చౌక్,వెంకటేశ్వర దేవాలయం, శాఖా గ్రంధాలయం నుండి మళ్లీ దుర్గ మాత టెంపుల్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో కోరుట్ల పథ సంచలన్ గణవేష్ తరుణ 546, గణవేశ్ బాల 6, ఘోష్ 27 మందితో 579మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నాయకులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భారతదేశంలో ఒక హిందూ జాతీయ వాద సంస్థ. కేశవ్ బలీరాం హెడ్గేవార్ ఈ సంస్థను మహారాష్ట్ర లోని నాగపూర్ లో 1925లో విజయదశమి నాడు మొదలు పెట్టారు. ప్రారంభ ప్రేరణ హిందూ క్రమశిక్షణ ద్వారా పాత్ర శిక్షణ ఇవ్వడం, భారతీయ హిందూ సమాజాన్ని ఒక హిందూ రాష్ట్ర (హిందూ దేశం) గా ఏర్పాటు చేయడం. ఈ సంస్థ భారతీయ సంస్కృతిని, పౌర సమాజం యొక్క విలువలను సమర్థించే ఆదర్శాలను ప్రోత్సహిస్తుంది. హిందూ సమాజాన్ని "బలోపేతం చేయడానికి" హిందుత్వ భావజాలాన్ని వ్యాప్తి చేస్తుందని, ఇది రెండవ ప్రపంచ యుద్ధంలో యూరోపియన్ మితవాద సమూహాల నుండి ప్రారంభ ప్రేరణ పొందిందన్నారు. క్రమంగా, ఆర్.యస్.యస్ ఒక ప్రముఖ హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగిందని, అనేక అనుబంధ సంస్థలకు దారితీసిందని, దాని సైద్ధాంతిక విశ్వాసాలను వ్యాప్తి చేయడానికి అనేక పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లను స్థాపించిందన్నారు. స్వాతంత్ర్యానంతర 1948లో గాంధీ హత్యకు ఆర్ ఎస్ ఎస్ కు సంబంధం ఉంది అనే ఆరోపణలతో ప్రభుత్వం నిషేధించిందని, అప్పుడు, ఎమర్జెన్సీ సమయంలో 19751977, 1992 లో బాబ్రీ మసీదు కూల్చివేసిన తరువాత మూడవసారి నిషేధాజ్ఞలు విధించడం జరిగినా కాని తరువాత ఎలాంటి ఆధారాలు లేని కారణంగా నిషేధాన్ని ఎత్తివేసిందన్నారు. హిందూ జాతీయవాద ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ చారిత్రాత్మకంగా ప్రధాన పాత్ర పోషించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానేత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**





పేద ప్రజల పెన్నిధి, తెలుగు జాతి మరువని మహానేత స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ రిజిస్ట్రేషన్ ల శాఖ మాత్యులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 98వ జయంతి కోరుట్ల పట్టణ పశువైద్య కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి సోమవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం గుర్తు చేశారు. పూర్వ బుగ్గారం నియోజక వర్గం అభివృద్ధిలో జువ్వాడి రత్నాకర్ రావు పాత్ర ఎనలేనిదని ఎన్ని తరాలు మారినా వారి సేవలు చిరస్మరణీయమని, కోరుట్ల పట్టణంలో కనివిని ఎరుగని అభివృద్ధి చేశారన్నారు. క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు జువ్వాడి రత్నాకర్ రావు అని కొనియాడారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ ౣచద్ మాట్లాడుతూ 1998లో అప్పటి మెట్పల్లి శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలలో జువ్వాడి రత్నాకర్ రావు కథలాపూర్ మండలానికి ఇన్చార్జిగా వ్యవహరించి అహర్నిశలు శ్రమించి అత్యధిక మెజారిటీ తీసుకువచ్చారని, ఆ సమయంలో తాను వారి క్రమశిక్షణను దగ్గర నుండి చూశానని ఉదయం ఎనిమిదిన్నరకు పార్టీ కార్యాలయానికి హాజరై రాత్రి పదిన్నర వరకు పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో మమేకమై పని చేసేవారని అన్నారు. తమ తల్లి స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క, జువ్వాడి రత్నాకర్ రావులో ఉన్న ఆత్మీయత తరచుగా చెప్పేవారని అన్నారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో పాటు ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షుడు బోయినపల్లి సత్యనారాయణ రావు, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతర్పుల పుష్పలత నరసయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోరిగం రాజు, కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ , గడ్డం వెంకటేష్ గౌడ్, శంకర్ గౌడ్, నయీం, వసీం, కయ్యూం, అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్, మాజీ చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య అనిల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, రాజోజి భూమయ్య, నేమూరి భూమయ్య, పుప్పాల ప్రభాకర్, వెంకటేశ్వరావు, గోవిందరం అశోక్, కోటగిరి వెంకటస్వామి,నేరెళ్ల దేవేందర్, నల్ల రాజన్న, ఎల్లాల జలపతి రెడ్డి, శ్రీరాముల అమరేందర్, కిరణ్, కంది బుచ్చిరెడ్డి, నాగునూరి గంగాధర్ గౌడ్, సర్కోలా నరేష్, జనార్ధన్, సైదు గంగాధర్, రిజ్వాన్ రియాజ్, చింత రూపలత అశోక్, కమ్యూనిస్టు నాయకులు సుతారి రాములు తదితరులు పాల్గొన్నారు.


# మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి కుమారుడు ఏనుగు మహేందర్ రెడ్డి నిన్న గుండెపోటుతో లండన్ లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మేడిపల్లి మండలం మన్నెగూడెం గ్రామంలో రమేష్ రెడ్డిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జువ్వాడివెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ, కె డి సి సి మాజీ డైరెక్టర్ నాగునూరి గంగాధర్ గౌడ్ తదితరులున్నారు.



# కోరుట్ల వార్త



## అంగరంగ వైభవంగా భీమారం మండలంలో బతుకమ్మ వేడుకలు

**కోరుట్ల రూరల్/ భీమారం/ కథలాపూర్/ మేడిపల్లి,**



**ప్రభాతవార్త : కోరుట్ల,** భీమారం కథలాపూర్, మేడిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు, బాలికలు అత్యంత ఉత్సాహంతో ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

తరతరాలుగా వస్తున్న ఆనవాయితీని కొనసాగిస్తూ, మండల ప్రజలు ప్రతి సంవత్సరం దసరా పండుగ తరువాత బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండలంలోని మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు.రంగుల పూలతో బతుకమ్మలు, కోలాటాలు ఆడారు. మహిళలు రంగురంగుల పూలతో అత్యంత శ్రద్ధగా బతుకమ్మలను పేర్చారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ గుంపులు గుంపులుగా చేరి, బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ వేడుకలు గ్రామంలో భక్తి, సంతోషంతో కూడిన వాతావరణాన్ని నెలకొల్పాయి. మహిళలు, బాలికల ఉల్లాసభరితమైన భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలు విజయవంతంగా ముగిశాయి.

## రమేష్ రెడ్డి కుమారుని మృతి పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**





మండలం లోని దమ్మనపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి పెద్ద కుమారుడు మహేందర్ రెడ్డి లండన్ లో గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి,వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎంతోఉజ్వల భవిష్యత్తు ఉన్న మహేందర్ రెడ్డి చిన్న వయసులో మృతి చెందడం బాధాకరమని, ఆ భగవంతుడు మహేందర్ రెడ్డి అమ్మానాన్నలకు మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకున్నారు. మహేందర్ రెడ్డి మృతదేహాన్ని ఇండియాకు త్వరగా తీసుకురాల్సిందిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించగా తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేందర్ రెడ్డి మృతదేహాన్ని ఇండియాకు త్వరగా తీసుకవచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణ కు ముఖ్యమంత్రి సూచించగా, సిఎస్ లండన్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కైలాపూర్ పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడిగా పెద్ద నరసయ్య

చిట్యాల, అక్టోబర్ 04 ప్రభాతవార్త :



మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు కుల సంఘాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా చింతల పెద్ద నరసయ్య, ప్రధానకార్యదర్శిగా చింతల చిన్న సదానందం, కోశాధికారిగా చింతల రజనీకాంత్ లను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సంఘం పటిష్టత కోసం పారదర్శకంగా, వివక్షత లేకుండా తమ విధులను నిర్వర్తిస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ నిర్వాహకులు తెలిపారు. కమిటీ సభ్యులు ముదిగొండ నాగరాజు, చింతల రాజమోళి, చింతల పెద్ద వీరయ్య, చింతల సుమన్, చింతల మహేందర్, చింతల రాజేందర్, బుద్ధారపు రవీందర్, పాశీ గంటి మహేందర్, బిక్షపతి, మార్కండేయ, తిరుపతి, సాంబయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలోని మాజీ సర్పంచ్ బిల్లా కంటి ఉమేందర్రావు, తల్లి బిళ్ళ కంటి సుగుణమ్మ (65) అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మండలంలోని రామకృష్ణాపూర్ (టి) గ్రామంలో బందెల సమ్మక్క (55) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య,టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ సర్పంచులు కొలిపాక రాజయ్య, ఉ ద్ధమారి మహేష్, ఒరుగంటి సధాకర్, టిఆర్ఎస్ మండల నాయకులు మారం లింగారెడ్డి, నాన్న వేణి కుమార్, రవీందర్, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి రద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, రేపు అనగా సోమవారం నిర్వహించాల్సి న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజలు ప్రజావాణి రద్దు విషయాన్ని గమనించి, సోమవారం ఐడిఓసి కార్యాలయానికి ఫిర్యాదులు ఇవ్వడానికి రావొద్దని ఆయన సూచించారు.

## నిరుపేదలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుంది

**సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్**

టేకుమట్ల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:



సంఘమిత్ర ట్రస్ట్ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ అన్నారు. టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాద ఓదేలు ఇటీవల కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర ట్రస్ట్ వైస్ చైర్మన్ గుర్రపు రాజయ్య శుక్రవారం సాద ఓదెల కుటుంబ సభ్యులను పరామర్శించి ట్రస్టు తరపున రూ. 5000 ఆర్థిక సహాయం గా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అత్యవసర సమయాల్లో ఆర్థిక సహాయం అందించడానికి ముందుంటుందని అన్నారు. సంఘమిత్ర కళాశాల లెక్చరర్ జి. నరేందర్, తోట సాగర్, సాద జోగులు, చిలుక రమేష్, గోస్కుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా వేణుగోపాల్ రెడ్డి

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:

చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా ముత్యాల వేణుగోపాల్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి వైద్యాధికారిగా పనిచేస్తున్న సురేష్ విధుల్లో నిరక్ష ్యం వహించడంతో జిల్లా ఉన్నతాధికారులు సురేష్ పై చర్యలు చేపట్టారు. వైద్యాధికారి సురేష్ ను మానాల పిహెచ్ సి కి బదిలీ చేయడంతో ఆయన స్థానంలో గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డిని చందుర్తికి బదిలీ చేయగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో సబ్ సెంటర్ పరిధిలో గర్భిణీలకు, అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డికి ఆస్పత్రి సిబ్బంది స్వాగతం పలికారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**బిజెపి మండల ఇన్చార్జి మల్లికార్జున్**

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు సత్తా చాటాలని చందుర్తి మండల బిజెపి పార్టీ ఇన్చార్జి రేగుల మల్లికార్జున్ అన్నారు, చందుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్ అధ్యక్షతన శనివారం చందుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,నరేంద్రమోడీ, కేంద్రం ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ప్రజలలో తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ నాయకులు మర్రి మల్లేశం, పెరిక గంగరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## సాదా ఓదెలు కుటుంబానికి గ్రామ ప్రజల ఆర్థిక సాయం

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందిన. సాదా ఓదెలు (45) కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రూపాయలు 105117. ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా గ్రామ ప్రజలు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మాజీ ఎంపీపీ తోట గట్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, తోట మహేందర్, తోట సాగర్, అబ్బంగుల రమేష్, కూచన రవీందర్, పుట్ట నరేష్, అంతనగిరి రమేష్, ముత్యాల రవీందర్, పెదో జ్జు రమణాచారి, దానవేణి ఐలయ్య, బండి కొమురయ్య, సాదా రఘు, చిలుక రమేష్, సాదా రమేష్, మధునయ్య, సుధాకర్, పెద్దోజ్ కార్తీక్, మూడేళ్ల శ్రీనివాస్, దానవేని ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులము రాజ్యాధికారం సాధించుకోవాలి

**బహుజన సమాజ పార్టీ**

**జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**

టేకుమట్ల అక్టోబర్ 4 ప్రభాతవార్త:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుజనుల గురించి రాజ్యాంగంలో రాసిన పాలాలు పొందాలంటే బహుజనుల రాజ్యాధికారం సాధించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బహుజన సమాజ పార్టీ నుండి అన్ని జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్,స్థానాలలో పోటీ చేస్తామని ఆయన అన్నారు. రిజర్వేషన్ల ప్రాతిపదన ప్రకారం ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీలకు సీట్లను కేటాయించి పోటీ చేస్తూ. అగ్రవర్ణాల రాజకీయ కుట్రలను పసికట్టి వారిని ప్రజల్లో ఎండగడతామని, రాజ్యాధికార ప్రాధాన్యత గురించి ఇంటింటికి తీసుకెళ్తూ. రాష్ట్ర జనాభాలో 92 శాతం ఉన్న బహుజనులను రాజ్యాధికార పీఠం మీద కూర్చోబెట్టడమే లక్ష ్యంగా బహుజన సమాజ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు.

## బదిలీపై వచ్చిన గని మేనేజర్ కు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా లోని కేటీకే 5 ఇంక్లైన్ కు గని ఏ ఎల్ పి గని నుండి ప్రమోషన్ మీద బదిలీపై వచ్చిన కొత్త మేనేజర్ మాచర్ల రమేష్ కు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ తరపున ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ యు కుమారస్వామి, టి శ్రీనివాస్, ఈ శ్రీకాంత్ రెడ్డి, ఏ అఖిల్ కుమార్, ఏం సదయ్య, జి స్వామి, అశోక్ పి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఇన్సూరెన్స్ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



బ్యాంక్ సేవల్లో భాగంగా, ఇన్సూరెన్స్ సౌకర్యాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నీత అన్నారు.పట్టణంలోని గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాదారుడు అయిన పొట్ల రాజేష్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందగా..గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండగా..ఇన్సూరెన్స్ డబ్బులు లక్ష రూపాయల చెక్కును రాజేష్‌నామిని అయిన తల్లి లలిత కు శనివారం తహసీల్దార్ నీత అందచేశారు.ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం,దీనిని ప్రతీ ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు వర్తింపచేయడం చాలా మంచి పాలసీ అని పేర్కొన్నారు.ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన బ్యాంకు మేనేజర్ కేశ శివ కుమార్ ను తహసీల్దార్ అభినందించారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మధు,రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రత్నాకర్ రావు జయంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి జువారి రత్నాకర్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రిగా ఎన్నో సేవా కార్యక్రమం చేశారని అన్నారు .

## చెత్త సేకరణలో మోరాయించిన గ్రామపంచాయతీ ట్రాక్టర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ శనివారం రోజున చెత్త సేకరణకు వెళ్లగా బ్యాటరీ డౌన్ అవడంతో రోడ్డుపైనే ఆగిపోయింది గ్రామపంచాయతీలో నిధులు లేక నిర్వహణ లోపం కారణంగా ఇబ్బందులు పడుతోంది చెత్త సేకరణకు వెళ్లిన ట్రాక్టర్ మధ్యలోనే ఆగిపోవడంతో చేసేది ఏమీ లేక పలువురు గ్రామస్తులు ట్రాక్టర్ను తోసి స్టార్ట్ చేయాల్సి వచ్చింది బ్యాటరీ డిశ్చార్జ్ అవ్వడం దీనికి కారణమని పంచాయతీ సిబ్బంది తెలిపారు అయితే కొన్ని రోజుల క్రితం గ్రామంలో ఎవరికైనా ఏ సర్టిఫికెట్ కావాలన్నా గ్రామపంచాయతీకి పెండింగ్లో ఉన్న టాక్స్ చెల్లించాలని గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో అంటించిన అధికారులు ట్యాక్స్ వసూల్లో చూపిస్తున్న శ్రద్ధ గ్రామానికి అవసరమైన ట్రాక్టర్ కు మరమ్మతుల తోపాటు నీటి సమస్య తీర్చి ట్రాక్టర్కు కొత్త బ్యాటరీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## చిట్టాపూర్ లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



వ్యక్తి నిర్మాణం ద్వారా దేశం నిర్మాణం చేయడమే చిట్టాపూర్ లో శనివారం రోజున ఆర్ఎస్ఎస్ లక్ష్యమని వక్త తపస్ జిల్లా సంఘటన కార్యదర్శి గుర్రాల ప్రేమ్ కుమార్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా దేశాన్ని కాపాడడానికి ప్రతి పౌరుడు ముందుండాలని ప్రకృతిని కాపాడుతూ ప్రజలకు దేశానికి నిస్వార్థంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఇంటింటి జాగరణ చేపడుతున్నట్లు వారి తెలియజేశారు. ధర్మ మార్గమే దేశాన్ని సమాజాన్ని కాపాడుతుందని వారు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన అందే ఉదయ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచం అనుసరిస్తుందని మన ప్రాచీన వేదాలు పురాణాలు మహాభారత రామాయణాలు ఉపనిషత్తుల ద్వారా మన దేశం విశ్వ గురువుగా వర్ధిల్లుతుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రాజు, అంద సత్యం, జనార్ధన్ నవీన్, నరేందర్, గణేష్, నాగ శ్రీనివాస్, భాస్కర్ ,మహేష్, వినోద్, జీవన్, రాజు, నందు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

ప్రభాతవార్త కోనరావుపేట:





విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి ఐఐటీ సీటు సాధించిన విద్యార్థులను సన్మానించారు. గ్రామానికి చెందిన బడే ప్రకాష్ తన ఇద్దరు కుమారులు ఐఐటీ మద్రాస్, ఐఐటీ ముంబై లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో ప్రవేశం పొందడం గర్వకారణమని ఈ సందర్భంగా ప్రకాష్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రెసిడెంట్ రిటైర్డ్ పోలీస్ అధికారి గోగూరి మోహన్ రెడ్డి, బాణాల రంగారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రభాకర్, తహసీల్దార్ వరలక్ష్మి ు, పేరెంట్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

## ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ పండుగ జరుపుకోవాలి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



సద్దుల బతుకమ్మ పండుగ మహిళలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మోహన్ లు పేర్కొన్నారు.సద్దుల బతుకమ్మ నిమజ్జనం శనివారం ఉన్నందున వట్టి వాగు వద్ద ఉన్న బతుకమ్మ ఘాటును,చెరువు వద్ద,కెనాల్ దగ్గర రేగుంటలో,వెంకట్రావుపేటలో బతుకమ్మ ఘాట్లను మున్సిపల్ కమిషనర్ మోహన్,సిఐ అనిల్ లు సంయుక్తంగా కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ పురస్కరించుకొని బతుకమ్మ ఘాట్ల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని,బతుకమ్మ ఘాట్ల చుట్టూ భారీ కేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు,లైటింగ్ ఏర్పాటు చేశామని,సద్దుల బతుకమ్మ తీసుకొచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.బతుకమ్మ ఘాట్ల చుట్టూ మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని, బతుకమ్మ పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలనికోరారు.ఈకార్యక్రమంలో ఎస్.ఐ కిరణ్ కుమార్,డి ఈ నాగేశ్వరరావు,టిపిఒ రాజేంద్రప్రసాద్,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్,ముజీబ్,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి సేవలు మరువలేనివి

ఘనంగా మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి వేడుకలు.

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి కై చేసిన సేవలు మరువలేనివి అని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 98వ జయంతి వేడుకలను మండలం లోని ఆత్మకూర్,జగ్గసాగర్ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జువ్వాడి చిత్రపటానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేరేళ్ల శ్రీనివాస్,చిలివేరి దిలీప్ గౌడ్,మగ్గిడి భూమారెడ్డి,తిపిరెడ్డి జీవన్ రెడ్డి,కాటిపెల్లి ప్రదీప్ రెడ్డి, పిడుగు తిరుపతి రెడ్డి,పుర్రె రమేష్, దేశవేన సత్యనారాయణ,లక్కం గంగాధర్,జరుపుల రాజు,పసుల సుమన్,బండి నర్సయ్య,దాత్రిక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఊరేగింపు నిమజ్జనం

ఇనుగుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో దుర్గామాతను ప్రతిష్టించగా శనివారం అమ్మవారి నిమజ్జనోత్సవం ప్రముఖ వ్యాపారవేత్త వద్దిరాజు కిషన్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సంవత్సరం ప్రత్యేకంగా కర్ణాటక ప్రాంతం నుండి కళాకారులను రప్పించి దుర్గామాత వేషధారణతో పాటు వివిధ ఆకృతుల వేషధారణలో చూపరులను ఆకర్షించాయి డీజే పాటలతో యువతీ యువకుల నృత్యాలతో చిన్నారుల కోలాటాలతో గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించి అనంతరం బేడి చెరువులో నిమజ్జనం చేశారు

## కార్యకర్తలు సమిష్టిగా పని చేసి అభ్యర్థులను గెలిపించుకోవాలి

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 04,(ప్రభాత వార్త



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన శనివారం కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో దిగిన అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా వార్డు మెంబర్ నుండి జడ్పిటిసి వరకు అందరినీ గెలిపించుకొని ఎల్లారెడ్డిపేట మండలాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కోరారు ఇప్పటికే జడ్పిటిసి కోసం నేవూరి మమత వెంకట్ రెడ్డి. సద్ది నిర్మల లక్ష్మారెడ్డి గూడ నిత్య విజయ్ రెడ్డి పార్టీ టికెట్లు ఆశిస్తున్నారని అన్నారు మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఒక్కొక్క స్థానానికి ముగ్గురు పేర్లు చొప్పున పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి పంపించడం జరుగుతుందన్నారు గెలుపే ధ్యేయంగా ఎన్నికలలో కార్యకర్తలు పని చేయాలని అన్నారు పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన మిగతావారు అభ్యర్థి విజయం కోసం కష్టపడి పని చేయాలని అన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సూడిద రాజేందర్ మెండె శ్రీనివాస్ తిరుపతిరెడ్డి గణపతి లక్ష్మారెడ్డి చెట్ పల్లి. బాలయ్య మేడిపల్లి రవీందర్ నాయకులు లింగం గౌడ్ గిరిధర్ రెడ్డి చెన్నిబాబు మర్రి శ్రీనివాస్ రెడ్డి గోగూరి శ్రీనివాసరెడ్డి నందికిషన్ బండారి బాల్ రెడ్డి గొల్లపల్లి మల్లేశం మేడిపల్లి దేవానంద్ ముక్క శంకర్ మందాటి దేవేందర్ కదిరి శ్రీనివాస్ గౌడ్ దాసరి మహేందర్ మల్లారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు




## డిఎస్పీగా ఎంపికైన కందికట్కూరు యువకుడు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కంది కట్కూరు గ్రామానికి చెందిన యువకుడు గ్రూప్ 1ఫలితాల్లో చత్తా చాటి డీఎస్పీ ఉద్యోగం సాధించాడు.గ్రామానికి చెందిన బత్తుల శివకుమార్ గ్రూప్ 1పరీక్షల్లో 54 వ ర్యాంకు సాధించి డిఎస్పీగా ఎంపికయ్యాడు.గ్రామానికి బత్తుల కరుణ రవీందర్ దంపతుల మొదటి కుమారుడైనా శివకుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్నిఅందుకున్నారు. వ్యవసాయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన శివకుమార్ డిఎస్పీగా ఎంపిక కావడం పట్ల కందికట్కూర్ వాసులే గాకుండా మండల ప్రజలు డిఎస్పీని అభినందించారు.గ్రామ మున్నూరు కాపు కులస్థులు శాలువతో సత్కరించారు.

## వాహనాల ట్యాక్స్ చెల్లించాలి జిల్లాలో వాహనాల ప్రత్యేక తనిఖీలు

జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:జిల్లాలో సరుకు, ప్రయాణికులను చేరవేసే వాహనాలకు సంబంధించిన పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ డిటిఓ మాట్లాడుతూ వాహనాలు టాక్స్ కట్టకుండా వాహనాలు నడుపుతున్నారు . సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు ఉన్నాయని వెల్లడించారు. ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో 11,425 వాహనాలు తిం గుతున్నాయని తెలిపారు. ట్యాక్స్, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయిం చుకోవాలని సూచించారు. ఈ నెల 6 నుండి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.



## స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



త్వరలో జరిగే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో నాయకులు అవిశ్రాంత కృషి చేయాలనీ బిజెపి కరీంనగర్ జిల్లా బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, నరేష్ సూచించారు.మండల అధ్యక్షులు అనిల్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశములో ఆయన మాట్లాడుతూ మండలంలో జడ్పిటిసి స్థానాన్ని,మెజారిటీ ఎంపిటిసి స్థానాలు బిజెపి సొంతం చేసుకోబోతుందని అన్నారు.కేంద్ర పథకాలు, నరేంద్ర మోదీ గారి పాలన చూసి ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాలకు గతంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ నిధులచే బోర్ బావులు,సిసి రోడ్లు,కుల సంఘ భవనాలకు నిధులు కేటాయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ,అక్టోబర్ 04,

(ప్రభాతవార్త:



దేవరకొండ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దుర్గామాత అమ్మవారి పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శనివారం ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దుర్గామాత ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలి అని,ప్రజలు అందరు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రవీంద్ర కుమార్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పానుగంటి మల్లయ్య, చేదెళ్ల వెంకటేశ్వర్లు, మాడెం రాములు, వడత్య బాలు, కర్నాటి పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

## స్థానిక సమరంలో బా రాస సత్తా చాటాలి

మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

. మిర్యాలగూడ (ప్రభాత వార్త.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత పాలనకు వ్యతిరేకంగా ప్రజాతీలకు బారాసకు అనుకూలంగా ఉందని దానిని సద్వినియోగం చేసుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, బారాస నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కరరావు అ న్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బారాస ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొరకు చేపట్టిన పలు పథకాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచాయని తెలంగాణ ప్రజలు మరోసారి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో విఫలమైనందున వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాల న్నారు. నాయకులు, కార్యకర్తలు స్వల్ప విభేదాలను పక్కనపెట్టి పట్టు విడుపులతో వ్యవహరించి ఎన్నికలను ఆషామాషి గా తీసుకోకుండా పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు సమిష్టిగా పార్టీ అభ్యర్థుల విజయానికి పని చేయాల న్నారు. స్థానిక సమరంలో స త్తాచాటి కార్యకర్తల్లో మనోస్థైర్యం నింపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేక కోర్టు ఆదేశాలతో ఎన్నికల నిర్వహిస్తు ఒదన్నారు. గ్రామాలలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అ లుగుపల్లి అమరేందర్ రెడ్డి, నాయకులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, మట్టపల్లి సైదులు యాదవ్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి, తిరుపతమ్మ, అమరావతి సైదులు, పాశం నరసింహారెడ్డి, బిక్షంగౌడ్, లలిత, శంకర్ నాయక్, రవీందర్, సైదా నాయక్, సూర్య నాయక్, పులి జగదీష్, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్, చిర్ర మల్లేష్ యాదవ్ తదితరులున్నారు.

## సూర్య వాహనంపై స్వామివారి ఊరేగింపు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో ఉదయం ఆరాధన , సేవ కాలం, ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సూర్య వాహనంపై స్వామివారి ఊరేగింపు పురవీధుల నుండి నిర్వహించారు. మంగళ హారతులతో భక్తులు పురవీధులలో స్వాగతం పలికారు. రాత్రి 9 గంటలకు విష్ణు సహస్రనామం తో పాటు చంద్ర వాహనంపై స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, అర్చకులు భక్తులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంభీరావుపేట,ప్రభాతవార్త:

ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల మానేరు ప్రాజెక్టు నుండి శనివారం కోళ్ల మద్ది గ్రామానికి చెందిన భూపతి మధుసూదన్ ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ను సీజ్ చేసి కేసు నమోదు చేసి, నేరస్తుని రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

## మృతుల కుటుంబాల పరామర్శ

ప్రభాతవార్త :గంభీరావుపేట

మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ యాదవ్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. వారం రోజుల క్రితం వారి తల్లి మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన అగ్గరాం దేవయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి ఆర్థిక సహాయంగా 25 కేజీల రైసును అందజేశారు. పరామర్శించిన వారిలో యాదవ్ సంఘం మండల అధ్యక్షులు కృష్ణ కాంత్ యాదవ్, నాయకులు ఎలుక రాజు యాదవ్, గొడుగు దేవయ్య యాదవ్, శ్రవణ్ యాదవ్, మరవేని మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# భయపెడుతున్న గ్రామ సింహాలు





## బెంబేలెత్తిస్తున్న కోతులు

### మూగజీవాల వల్ల ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు ,మండలంలోని పలు గ్రామాలలో గ్రామ సింహాలు (కుక్కలు), కోతుల సంతతి పెరిగి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో కుక్కల స్వైర విహారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. శునకాలు గుంపులు గుంపులుగా స్వైర విహారంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి వెళ్లడానికి వచ్చేందుకు భయపడుతున్న పరిస్థితులు మండలంలోని పలు గ్రామాలలో నెలకొన్నాయి. గ్రామాలలో కుక్కల బెడద కారణంగా పెద్దలు ,పిల్లలు ఒంటరిగా పనుల మీద బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు.ప్రతిరోజు ఏదో ఒక గ్రామం లో కుక్కల దాడిలో ఎవరో ఒకరు గాయాల పాలవుతున్న పరిస్థితులు నెలకొన్న చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిపై కుక్కలు దాడులకు దిగుతున్నాయి. కుక్కల సైరవిహారంతో దసరా సెలవులలో ఇంటి వద్ద ఉన్న పిల్లలను భయటకు పంపించేందుకు తల్లిదండ్రులు వెనుకడుగు వేసే పరిస్థితి నెలకొంది. గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రధాన రహదారులపై వాహనదారులకు అడ్డంగా రావడంతో వాహనదారులు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రుల పాలైన ఘటనలు అనేక ఉన్నాయిబెంబేలెత్తిస్తున్న కోతులు గ్రామాలలో కోతుల బెడద వల్ల ఒకవైపు రైతులు పంటలు నష్టపోతున్నారు. గృహ సముదాయాలలో మందలకు మరదలుగా తిరుగుతూ పురాతన గృహాలలో గూన పెంకులను పెక్కిలిస్తూ ఇండ్లను గుల్ల చేస్తున్నాయి. మందలమందలుగా వస్తున్న కోతులతో చిన్న, పెద్ద తేడా లేకుండా బయటకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. గత కొద్దిరోజుల క్రితం మండలంలోని చిలువకోడూరులో కోతుల దాడిలో వృద్ధురాలికి రెండు చేతులు విరిగిపోయాయి. పంట నష్టంతోపాటు గ్రామంలో కోతుల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడం పంచాయతీ కార్యదర్శులు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంతో మూడు కుక్కలు ఆరు కోతులుగా సంతతి పెరిగిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అధికారులు స్పందించి కోతులు,శునకాలను వాటి సంరక్షణ కేంద్రాలకు తరలించి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేపించాలని దానివల్ల వాటి యొక్క సంతతి పెరగకుండా నియంత్రించ గలుగవచ్చని సామాజిక సేవకులు,జంతు ప్రేమికులు కోరుతున్నారు.




## నిరాడంబరత.. నిస్వార్థ నేత జువ్వాడి

### -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ ప్రభాతవార్త:**




సర్పంచిగా పనిచేసినా.. సమితి అధ్యక్షుడిగా సేవలందించినా.. రాష్ట్ర మంత్రి హోదాలో తిరిగినా.. ఆయన తుది శ్వాస విడిచే వరకు నిరాడంబరత.. నిస్వార్థ నేతగా ప్రజల మనలను పొందిన దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని ఆయన సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమన్నారు.అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే వారని,ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన రాజకీయ దిగ్గజాలతో ఆయన కదం పదం కలిపారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్, అత్తినేని గంగారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,షాకీర్,బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్,మున్ను,రాజారెడ్డి, చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్,కోడిపెల్లి ఆంజనేయులు,బొడ్డం అంజిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్,నరేష్,సాయి,సంతోష్,రాజేందర్ సాగర్, రామ్ రెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా

# సద్దుల బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**





జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట మోర పెల్లి జాబితాపూర్ గ్రామంలో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మహిళలు చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి పూలతో అందంగా తయారు చేసిన బతుకమ్మలను గ్రామ కూడళ్లో ఉంచి ఆనందంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతూ సంబరాలు జరిపారు అనంతరం ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారు చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి పసుపు,కుంకుమలను వాయనాలను ఇచ్చి పుచ్చుకొని మహిళలు ఆనందాల నడుమ సద్దుల బతుకమ్మ ను సాగనంపారు.

## బీజెపి పార్టీలో పలువురి చేరిక

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం నుండి బిజెపి పార్టీలో పలువురు చేరినట్లు మండల అధ్యక్షుడు ఆడెపు నరసయ్య బిజెపి జిల్లా కార్యదర్శి పాత రమేష్ తెలిపారు. మండలంలోని కోల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నాయకులు శనివారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరినట్లు తెలిపారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము బిజెపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి గారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జగిత్యాల నియోజకవర్గం లో అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ లను గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య,బీజేపీ జిల్లా కార్యదర్శి పాత రమేష్,సర్ద ఏసు,జక్కుల అశోక్,కానుక రాములు, కుంబాల వెంకటేష్, వంశీకృష్ణ, పుదరి అనిల్,కుంభాల మహేష్,జక్కుల ఆదిమ్యరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలు

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజి మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 98 వ జయంతి సందర్భంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి జువాడి రత్నాకర్ రావు హయాంలో ఉమ్మడి సారంగాపూర్ మండలం లోని కొత్తగా ఏర్పడిన బీర్పూర్ మండలంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, గ్రామాల అభివృద్ధిలో దేవస్థానాల అభివృద్ధిలో రత్నాకర్ రావు కృషి ఎనలేనిదని ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపురి సుభాష్ యాదవ్,మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్, రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జోగి రెడ్డి, కోల్వాయి సహకార సంఘం చైర్మన్ నవీన్ రావ్, యూత్ నాయకులు అబిలాష్ యాదవ్, ముక్క ప్రవీణ్ గోపి నాయక్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు

### పాఠశాల రీ ఓపెనింగ్ రోజే ఘటన

### భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల ఆనవాళ్ల కలకలం సృష్టించాయి.దసరా సెలవులు ముగిసి పాఠశాల పున ప్రారంభం అవుతున్న రోజునే ఈ ఘటన చోటు చేసుకోవడంతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. పాఠశాలకు వచ్చిన సిబ్బంది వరండాలో ముగ్గులు వేసి పసుపు, కుంకుమ చల్లి దీపం వెలిగించి పూజ చేసినట్లు గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు విషయం తెలియజేయడంతో వాటిని శుభ్రం చేయించారు. కాగా గతంలో కూడా ఇదే తరహాలో గుర్తు తెలియని వ్యక్తులు పావురాన్ని చంపి స్కూల్లోని గంటకు వేలాడదీసినట్లు స్థానికులు చెప్తున్నారు. పాఠశాలకు కాంపౌండ్ లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పోషకుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటివి ఘటనలు మరోసారి చోటు చేసుకోకుండా పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని పాఠశాల పోషకులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యాలయాలతో పాటు జనంతో రద్దీగా ఉండే ధరూర్ క్యాంపులో ఎవరిని భయంభ్రాంతులకు కురిచేసేందుకు క్షుద్ర పూజలకు పాల్పడిన ఘటన చర్చనీయాంశంగా మారింది

# కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి తీసుకెళ్లాలి

ప్రజల కోసమే పోరాటం చేస్తం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని ప్రభాతవార్త :**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని ప్రజలకు బాకీ పడ్డ హామీలను బాకీ కార్డు రూపంలో ప్రతి ఒక్కరికి చేర్చాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీ లు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీ లు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడప గడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. 22నెలల కాలంలో ప్రజలకు రూ.8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను




ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. 22నెలల కాలంలో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిందని, ఆ విషయాన్ని గడపగడపకుతీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం పై ఒత్తిడి చేసి పనులు చేయించాలన్నారు.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, శంకర్ లాల్, శంకర్ గౌడ్, రాకేష్, కనవేన శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# హైవే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

సర్వీస్ రోడ్డు,బస్టాప్ ఏర్పాటు చేయాలి

గ్రామస్తులు అధికారులకు వినతి

**మానకొండూర్: ప్రభాతవార్త :**

మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామానికి సర్వీస్ రోడ్డు,బస్టాప్ ఉండాలని గ్రామస్తులు పార్టీలకు అతీతంగా ధర్నా,ఆందోళన చేసిన విషయం తెలిసిందే.ధర్నా,ఆందోళనతో అధికారులు ఇచ్చిన హామీ మేరకు శనివారం కరీంనగర్ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్,కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్,నేషనల్ హైవే అధికారి లింగయ్య ఈదులగట్టెపల్లి స్టేజీ వద్ద వంతెనను పరిశీలించారు.వంతెన వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.గ్రామానికి సర్వీస్ రోడ్డుతో పాటు బస్టాప్ ఉండాలని విజ్ఞప్తి చేశారు.గతంలో గ్రామంలోకి దారి ఏ విధంగా ఉందో అలాగే ఉండాలని అధికారులకు విన్నవించారు.సర్వీస్ రోడ్డు లేకపోవడంతో చాలా దూరం వెళ్లి యూ టర్న్ చేసుకుని రావల్సి వస్తుందన్నారు.సర్వీస్ రోడ్డు నిర్మించాలంటే ల్యాండ్ అక్వేషన్ చేయాల్సి వస్తుందని,కొన్ని టెక్నికల్ సమస్యలు ఉన్నట్లు అధికారులు గ్రామస్తులకు వివరించారు.సర్వీస్ రోడ్డు నిర్మాణంలో గ్రామస్తులకు స్పష్టమైన హామీ ఏమి రాలేదని గ్రామస్తులు తెలిపారు.అలాగే



గట్టుదుద్దెనపల్లిలో ఇటీవల ఆకుల గోపాల్ తన ఇంటి పై నుండి హై టెన్షన్ వైర్లు 33 కేవీ లైన్లు ఉండడంతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేశాడు.అక్కడ జరుగుతున్న పనులను కూడా అధికారులు పరిశీలించారు.వీరి వెంట మానకొండూర్ తహసీల్దార్ కె.విజయ్ కుమార్, సీఐ సంజీవ్,ఆర్ఐ అశోక్,సిబ్బంది,గ్రామస్తులున్నారు.

## కరీంనగర్ వార్త

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిలిపిన ఐక్యతతో జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలతో పాటు సర్పంచులను కూడా బిజెపి పార్టీ అధిక స్థానాలలో గెలిపించాలని బిజెపి మండల ఇంచార్జ్ గుజ్జ శ్రీనివాస్ రెడ్డి కోరారు. శంకరపట్నం మండల పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం బిజెపి మండల పార్టీ పార్టీఅధ్యక్షుడు ఎనుగుల అనిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేస్తూ అత్యధిక మెజార్టీతో అభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుని అధిష్టానానికి పంపిస్తామని చెప్పారు. అధిష్టానం తెలిపిన మేరకు ఎవరు పోటీలో నిలిపిన ఐక్యతతో అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, నాయకులు దొంగల రాములు, పల్కల రాజిరెడ్డి, చల్ల ఐలయ్య, మందాడి జగ్గారెడ్డి, కనకం సాగర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, గౌరవేణి శ్రీనివాస్, వివిధ గ్రామాల శక్తి కేంద్రం ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల సంబరం

◆ఆడి పాడిన మహిళలు ◆వైభవంగా సద్దుల బతుకమ్మ నిమజ్జనం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

తెలంగాణ ఆడపడుచుల ఆట,పాటల కోలాటాలతో సద్దుల బతుకమ్మ సంబరాలు డివిజన్ పరిధిలో శనివారం ఘనంగా బతుకమ్మ నిమజ్జనంతో ముగిశాయి.ఆడపడుచులు ఇష్టంతో ఆడే బతుకమ్మ, తెలంగాణ ఆత్మగౌరగానికి ప్రతీకగా,తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు గునుగ,తంగేడు,పూలతో అలంకరించి ఉల్లాసంగా ఉత్స వాలు జరుపుకున్నారు.మహిళలు బతుకమ్మను అమ్మవారిగా కొలిచి, వేడుకలు జరుపుకుంటారు.అలాగే పట్టణంలో,మండలంలోని ఆయా గ్రామాల్లో బతుకమ్మలను పలు రకాల పూలతో గోపురం ఆకారాల్లో తయారు చేసి,ప్రకృతిని పూజించి నట్లు భావిస్తూ..బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు.మహిళలు, యువతులు సద్దుల బతుకమ్మతో వెళ్లి రావమ్మా మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ పట్టణంలో వట్టివాగు,వెంకట్రావుపేటలో బతుకమ్మలను అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు బతుకమ్మలను ప్రధాన కూడళ్ల వద్దకు తీసుకువచ్చి కోలాటాలు ఆడుతూ,రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో... అంటూ పాటలు పాడుకుంటూ ఉల్లాసంగా గడిపారు.యువతులు,మహిళలు సామూహికంగా బతుకమ్మలను తలపై ఎత్తుకొని,నిమజ్జన ప్రాంతాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ పిల్లాపాపలు,కుటుంబాలు, సల్లంగా చూడు తల్లి అంటూ మల్లేడు తిరిగి రావమ్మా అంటూ వేడుకున్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బతుకమ్మ సంబరాల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ రాణవేని సుజాత సత్యనారాయణ లు పాల్గొన్నారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో రాత్రంతా ఆటపాటలతో అమ్మవారిని కొలిచి,మళ్ళీ రావమ్మా గౌరమ్మా అంటూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు.అనంతరం మహిళలు ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకుని,సత్తిపిండి ఆరగించారు.బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా పట్టణంలో మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ పర్యవేక్షణలో,ఎస్.ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.అలాగే మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో.. మున్సిపల్ సిబ్బంది బతుకమ్మ ఘాట్ల వద్ద సహాయక చర్యలు చేపట్టారు.







# హుజురాబాద్ గడ్డ.. బిఆర్ఎస్ పార్టీ అడ్డ..





## కలిసి పనిచేద్దాం.. స్థానిక ఎన్నికల్లో విజయం సాధిద్దాం..

### ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** నాటి ఉమ్మడి రాష్ట్రంలోనే 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం హుజురాబాద్ గడ్డ మీది బిడ్డలు నాటి నుండి 2014వరకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విరోచితంగా పోరాటం చేసారని, ఎంతో మంది వారి ప్రాణాలను త్యాగం చేసారని, వారి త్యాగమే.. నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని, ఆ సాధనకు రథసారధి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2001 నుండి 2014 వరకు సబ్బండ వర్గాలతో జరిపిన పోరులో మొదటి వరుసలో నిలిచింది.. హుజురాబాద్ గడ్డ.. అదే నేటికి బిఆర్ఎస్ పార్టీ అడ్డగా నిలిచిందని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేద్దాం.. వందదశాతం ఫలితాలను సాధిద్దాం అంటూ హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి పార్టీశ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఘాటుగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులను రాజుగా చేయలనే తపనతో రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అదే రైతుల గుండెలపై తన్నిందని ఆయన ఆరోపించారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో బడుగు జీవులను బక్క రైతులను కేసిఆర్ ప్రభుత్వం గుండెల్లో పెట్టుకుని కాపాడిందని, వారి అభివృద్ధికి బాటలు వేసిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆగం ఆగమై చెప్పులు యూరియా కోసం లైన్‌లో పెట్టుకునే పరిస్థితులు దాపరించాయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. కొద్ది రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో అందరం కలిసకట్టుగా పనిచేసి వందశాతం విజయం సాధించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఇచ్చిన ఆరు హామీలు పూర్తిగా విఫల మయ్యాయని, నాట్లు వేసుకున్న రైతులు వ్యవసాయ పొలాల వద్ద పనులు చేసుకోవల్సి ఉండగా, ప్రభుత్వ అసమర్ధతతో యూరియా కోసం కేంద్రాల ముందు, రోడ్లపై పడిగాపులు కాసే పరిస్థితులు దాపరించాయన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి నాడు కేసిఆర్ వందల కోట్ల రూపాయల నిధులు అభివృద్ధి పనులకు వెచ్చించారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో కనీసం తట్టెడు మన్ను కూడ పోయలేదని ఆయన ఎద్దేవ చేసారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు 420 మోసపు హామీలు ఇచ్చి, 420 ప్రభుత్వంగా ప్రజల ముందు నిలచిందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. ముఖ్యంగా రైతుల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతు బంధు, రైతుభీమా విషయంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆయన అన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో హుజురాబాద్ గడ్డపై ముమ్మాటికి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించి తన అడ్డపై మరోసారి గులాబి జెండా ఎగురవేస్తుందన్నారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లోను, పంచాయితీ ఎన్నికల్లోను హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ధీమా వ్యక్తం చేసారు. రేపు రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్లు ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామారావు, పోరెడ్డి కిషన్‌రెడ్డి, మ్యాడద జైహింద్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, కట్కూరి మల్లారెడ్డి, తోట సమ్మయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకినపల్లి శిరిష, రజిత, ఆకినపల్లి విజయలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ వందలాది మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతి చూపు సజీవం..

### నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపు.. సదాశయ ఫౌండేషన్

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** సృష్టిలో మనిషి జీవించిన్నంత కాలం అదోలోకం. మరిణించిన తర్వాత వ్యక్తి కనుచూపు మరింత సజీవంగా ఈ భూలోకంలో ఉండిపోతుంది. అక్షరాల యాద సరస్వతి కనుచూపు ఇంక సజీవంగానే ఉండిపోయింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన యాద సరస్వతి (45) శుక్రవారం సాయంత్రం ఆమె గుండెపోటుతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులు జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు మచ్చగిరి నరహరి సమాచారం ఇవ్వడంతో శనివారం ఉదయం వరంగల్ ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నిషియన్ లక్ష్మణ్ సహకారంతో సరస్వతి నేత్ర సేకరణ చేసి, హైద్రాబాద్ ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంకుకు పంపించడం జరిగినట్లు భార్త యాద వీరన్న, ఆమె కుటుంబ సభ్యులు మీడియాకు తెలిపారు. ఆమె రెండు కండ్లను కనుచూపులేని ఇద్దరు అందులకు ప్రసాదించినట్లు పేర్కొన్నారు. మృతురాలు సరస్వతి కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు



శ్రావన్‌కుమార్, ప్రదాన కార్యదర్శి డాక్టర్ భీష్మచారిలు అభినందించారు. అన్ని దానాల కల్ల నేత్రదానం చేయడం మానవాళి మనుగడలో మరో మైలు రాయని, మనం శారీరకంగా భూమిపై లేకున్న మరికొంత కాలం మన నేత్రాలు ఈ సృష్టిలోని పంచభూతాలను చూడగల్గాలని, ఆ కళ్లల్లో మృతి చెందిన వారిని, ఆమె కుటంబ సభ్యులను చూసుకుంటారని పలువురు కొనియాడారు. అనంతరం మృతురాలు సరస్వతి కుటుంబీకులకు ప్రశంస పత్రాన్ని అందజేసారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండాను ఎగురవేయాలి

### -- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

**వీణవంక, ప్రభాత వార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండాను ఎగురవేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎంపిపి తో పాటు జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసు కోవడానికి లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. మంత్రి బండి సంజయ్ ఈ మండలానికి అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు కేటాయించి నందున బిజెపి కి ఓట్లు వేయించేందుకు కృషి చేసి, బిజెపి జెండా ఎగుర వేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాగర్ రెడ్డి, పుప్పాల రఘు, మండల మాజీ అధ్యక్షుడు ఆదిరెడ్డి, జిల్లా నాయకుడు మాదుగురి సమ్మిరెడ్డి, మండల నేతలు ఉడుత కుమార్, ముత్యాల రవీందర్, శ్రీనివాస్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

# భక్తిశ్రద్ధలతో.. శ్రీరామ శరన్నవరాత్రుల వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలోనే అపర అయోధ్యగా, అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట గ్రామంలో గత తొమ్మిది రోజులుగా శ్రీరామ శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ఊరి ప్రధాన పురాతన ఆలయంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా శనివారం వేద బ్రాహ్మణుల మంత్రోశ్చ రణల మధ్య సీతరామ చంద్రస్వామికి నిత్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అంతకుముందే పురాతన ఆలయంలోని దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. గ్రామానికి ఈ రాష్ట్రానికి ఎక్కడ ఎలాంటి కీడు జరగకుండా శాంతి కళ్యాణం నిర్వహించినట్లు అర్చకులు శేషం వంశీధర చార్యులు, శేషం రామచార్యులు తెలిపారు. అనంతరం అశేశంగా తరలి వచ్చిన భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సీతరామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు కిరణ్, రాంరెడ్డి, మల్లారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్ మాజీ జడ్పీటిసి బక్కారెడ్డి మృతి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిదం బక్కారెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. కందుగుల గ్రామ సర్పంచ్ గా, ఎంపిటిసి సభ్యుడుగా, హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ గా, హుజురాబాద్ మండల జడ్పీటిసి గా ఆయన పని చేశారు. 35 సంవత్సరాల ఆయన రాజకీయ జీవితంలో మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు కు అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. ఆయన సతీమణి ప్రభావతి రెడ్డి సైతం గ్రామ సర్పంచ్ గా పని చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు. బక్కారెడ్డి మృతితో కందుగులలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా మాజీ జడ్పీటిసి సభ్యులు పడిదం బక్కారెడ్డి మృతి పట్ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వి. సతీష్ కుమార్, కాంగ్రెస్ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య, జయన్న ఫౌండేషన్ చైర్మన్ జయపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# పరిశుభ్రత మనందరి బాధ్యత



పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పెద్దపల్లి, ప్రభాతవార్త: పరిశుభ్రత మనందరి బాధ్యతని, పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలు సహకరించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. స్వచ్ఛత హీ సేవ 202526 కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్‌పై ప్లాస్టిక్, చెరువులోని బతుకమ్మలు వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో తొలగించారు. అనంతరం మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిశుభ్రంగా ఉంచుకున్న విధంగానే పట్టణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే తద్వారా దేశం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. చెత్తను ఆరుబయట పడేయకుండా ఇంటికి వచ్చే మున్సిపల్ ఆటో రిక్షాలకు చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లింగయ్య, రెవెన్యూ ఆఫీసర్ మనోహర్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గీట్ల శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్ర నూకరాజులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో శనివారం వీరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాక, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకై కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది వెంకటేష్ గౌడ్, కాంపెల్లి సంతోష్‌లతో పాటు తదితరులున్నారు.

## ఎఐటియుసి అధ్యక్షుని పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో వివిధ ప్రాంతాల్లో జరిగిన గని ప్రమాదాల్లో గాయపడి హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను శనివారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పరామర్శించారు. సింగరేణి మందమర్రి ఏరియాకు చెందిన జె.రవీందర్, ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి3 మైన్‌లో షావల్ ఆపరేటర్ ఎ.లక్ష్మీనారాయణ, భూపాలపల్లి ఏరియాలో కేటికే 6వ ఇంక్లైన్‌లో గూడెల్లి మొండయ్యలు గని ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండగా పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి యూనియన్ అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. కాగా సీతారామయ్య వెంట డాక్టర్ బాల కోటయ్య ఉన్నారు.

## బియ్యం, నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని హనుమాన్ నగర్‌కు చెందిన మామిడి సంపత్ యాక్సిడెంట్‌తో మంచానికే పరిమితం అయ్యాడు. దీంతో ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను నీడ స్వచ్ఛంద సంస్థ ద్వారా తెలుసుకున్న న్యూ ఇండియా పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్ తన కుమారుడు నిపుణ్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా సంపత్ కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు రమేష్ గౌడ్, మేకల శ్రీకాంత్ యాదవ్ తదితరులున్నారు.

## ప్రజాసేవకై ఎంపిటిసి బరిలో ఉంటా

ఇనుగుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:

మండలంలో ఎంపీటీసీల ఆశావహులు అధిష్ఠానం వైపు క్యూ కడుతున్నారు కాగా మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఎంపీటీసీ బీసీ జనరల్ కు కేటాయించగా మండల ఓబీసీ అధ్యక్షులు మర్ధ హరికృష్ణ శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ను కలిసి దరఖాస్తు అందించారు తను ఎంపిటిసి లో బరిలో ఉంటున్నానని పార్టీకి ప్రజలకు సేవ చేయడానికి తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పెద్దలకు విజ్ఞప్తి చేశారు జిల్లా కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరి బాబూరావు,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,తమ్మడపల్లి కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంట్రాక్టు కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ ఇవ్వడానికి ఆమోదం తెలపడం పట్ల కృషి చేసిన ఎమ్మెల్యే వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు ప్రభుత్వానికి పునాది లాంటి వారని, వారి కష్టానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రయోజనాలు కల్పించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రిటైర్డు ఉద్యోగుల పట్ల పాలకులు నిరక్ష్య వైఖరి

**-7న కలెక్టరేట్‌ల ముందు నిరసన రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చంద్రమోళి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




రిటైర్డ్ ఉద్యోగుల పట్ల పాలకులు నిరక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొహెడ చంద్రమోళి మండిపడ్డారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఏడాదిన్నరగా రెటయిర్మెంట్ బెనిఫిట్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. గ్రాట్యుటీ కింద కేంద్ర ప్రభుత్వం రూ.20లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.16లక్షలు చెల్లించి చేతులు దులుపుకోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. 17 నెలల పాటు నెలవారిగా డిఎ చెల్లిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం 3 నెలలు మాత్రమే చెల్లించి మోసం చేసిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న ఉమ్మడి జిల్లాల్లో కలెక్టరేట్ల ముందు జరిగే నిరసన ప్రదర్శనలో రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సుంకిచర్ల ప్రభాకరరావు, కోశాధికారి కనపర్తి దివాకర్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నరెడ్ల వెంకట్ రెడ్డి, కోడం

## సింగరేణి అధికారులతో ఆర్జీ I జీఎం సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీఎం డి.లలిత్ కుమార్ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, అధికారులతో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సంక్షేమంపై ఈ సమీక్షలో చర్చించారు. ఆర్జీ 1 కీలకమైన పనుల పురోగతి, ప్రస్తుత స్థితి, చేపట్టబోయే పనుల వివరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకమైన నివేదికతోపాటు పలువురి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజీఎం చంద్రశేఖర్, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, ఎల్.రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్, అధికారులు శివ నారాయణ, రాందాస్, వేణు, సాంబశివరావు, సిఎస్‌పి ఎస్ఇ ఫైడిశ్వర్, సర్వే అధికారి లక్ష్మి రాజు, క్రాంతి తదితరులున్నారు.

## నకిలీ పోలీస్ అరెస్ట్

జనగామ టౌన్, అక్టోబరు 4 ప్రభాతవార్త :

పోలీస్‌గా చెలామణి అవుతూ మోసాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని జనగామ పోలీసులు శనివారం అరెస్ట్‌చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ సత్యనారాయణరెడ్డి యువకుడి అరెస్ట్ వివరాలు వివరించారు. జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్‌కు చెందిన కిరణ్ అనే యువకుడు గత నాలుగేళ్ళ క్రితం పోలీస్ వాహనానికి డ్రైవర్‌గా పనిచేసి మానివేశాడని, మూడేళ్ల క్రితం తన బంధువుల అమ్మాయిని ప్రేమించిన విషయంలో జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదు కాగా జైలుకు కూడా వెళ్లాడన్నారు. ఆర్థిక ఇబ్బందులవల్ల తన బంధువైన కానిస్టేబుల్ కుమారస్వామి ఐడీ కార్డును అతడికి తెలియకుండా తీసుకుని ఆ కార్డుతో మోసాలు చేయడం ప్రారంభించాన్నారు. జనగామ చుట్టుపక్కనగల ప్రధాన రహదారులపై వాహనదారులకు పోలీసునని చెబుతూ డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

# ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం జువ్వాడి భవన్ లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బడుగు,బలహీన వర్గాల అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రం లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల లోపు నిరుపేద కుటుంబాలకు ఉచిత కరెంట్,ఆరోగ్య శ్రీ పథకం 10లక్షలకు పెంపు,500 లకే గ్యాస్ సిలెండర్ పథకం, నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు, నీళ్లు, నిధులు నియామకాలు మీద ఏర్పడ్డ తెలంగాణను గత బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగల తొక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిరుద్యోగు లందరికీ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగులను ఉద్యోగులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్దలై పార్టీకి పనిచేసి సర్పంచ్, ఎంపీటీసీ



అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశం లో కోరుట్ల మండల అధ్యక్షులు కొంత రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంతెన గంగా నర్సయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శీలం వేణుగోపాల్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేశ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిషన్ సెల్ మండల అధ్యక్షులు బొల్లే నర్సయ్య, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# రైతులను నడి రోడ్డు మీద నిలబెట్టిన దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం

-- కేసిఆర్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
-- రేవంత్ పాలనలో అధోగతి
-- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి



**వీణవంక, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీలన్ని ఎగనామం పెట్టి రైతులను నడిరోడ్డుపై నిలబెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం వీణవంక లోని బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించకుండా రైతులను రోజుల తరబడి యూరియా కేంద్రాల ముందు నిలబెట్టిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ లో ఇక్కడ రెండు వర్గాలు ఉన్నాయని, బిఆర్ఎస్ కి ఒకే ఒక్క వర్గం ఉందని అది కేసీఆర్ వర్గమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇకపై జరిగే ప్రతి ఎన్నికలోను ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమని అన్నారు. వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీ లోకి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాలా బాలకిషన్, సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ లత, శ్రీనివాస్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రిపుల్ఆర్ భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త** :ప్రాంతీయ వలయ రహదారి(ఆర్ఆర్ఆర్) దక్షి ణ భాగం ఎలైన్మెంట్ ఇంకా పూర్తి కాలేదని, కేంద్రానికి పంపింది ప్రస్తుతం డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు( డీపీఆర్ ) మాత్రమేనని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమట ిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఎలైన్మెంట్ పూర్తి అయినట్లు, రైతుల భూములు కోల్పో తున్నట్లు వివిధ పత్రికల్లో, సోషన్ మీడియాలో వచ్చిన కథనాలను, అపోహాలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని, ధర్నాలు, దీక్షలు అవసరం లేదని తనను కలిస్తే సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. తుంగతుర్తిలో శనివారం నిర్వహించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన తిరిగి హైదరాబాద్ వెళుతూ మార్గమధ్యంలో నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో ట్రిపుల్ఆర్ విస్తరణలో భూములు కోల్పోతున్న చౌటుప్పల్, సంస్థ నారాయణపురం మండలాలకు చెందిన భూనిర్వాసితులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రిపుల్ఆర్ ను కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని తాను మంత్రి అయిన తర్వాత 90శాతంకు పైగా భూమి సేకరణ చేసి రైతులను ఒప్పించినట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో ట్రిపుల్ఆర్ ఎలైన్మెంట్ జరగటంతో పాటు టెండర్ల ప్రక్రియ, వచ్చే ఏడాది జూన్ నెలలో పనులు ప్రారంభ మవుతాయని, ఇందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం మేరకు ట్రిపుల్ ఆర్ ఎలైన్మెంట్ జరుగుతుందన్నారు. ఎలైన్మెంట్ పూర్తయిన తర్వాత మంత్రివర్గ సమా వేశంలో ముఖ్య మంత్రితో చర్చించి రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు. భూములు కోల్పోతున్న ఆయా గ్రామాల్లోని రైతులతో అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులు నిర్ణయాలతో, న్యాయమైన పరిహారం చెల్లించి భూసేకరణ చేసేందుకు గానూ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకుగాను భూ సేకరణకు రూ. 15 వేల కోట్లను, నిర్మాణానికి రూ. 30 వేల కోట్ల నిధులతో పనులు జరుపనున్నట్లు ఆయన వివరించారు. రైతులను ఒప్పించిన తర్వాత మాత్రమే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎలైన్మెంట్ ప్రకారం రోడ్డు పనులలో పెద్ద పరిశ్రమలు వచ్చిన, రాజకీయ నాయకుల భూములు వచ్చిన ఎలాంటి మార్పు ఉండదన్నారు. చౌటుప్పల్ లోని దివీస్ ఫార్మా పరిశ్రమ కోసం ఎలైన్మెంట్ మారుస్తున్నట్లు పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. తాను ఎప్పుడూ రైతుల పక్షాల ఉంటానని, ట్రిపుల్ఆర్ విషయంలో రైతులతో, రాజకీయ నాయకులతో మాట్లాడ డానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిని 2022లోనే ఆరు వరుసలుగా చేయాలని ప్రతిపాదనలు ఉన్నా ఇప్పటి వరకు జీఎంఆర్ గుత్తేదారు సంస్థ చేయకపోవడంతో వారి అగ్రిమెంట్ రద్దయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రహదారిపై పలుచోట్ల ధ్వంసమైన చోట మరమ్మత్తులు చేపట్టేందుకు అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి అరువరుసలతో పాటు సర్వీస్ రోడ్లను విస్తరించేందుకు డిసెంబర్ లో టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఇందుకుగాను మరో 250 ఎకరాల భూసేకరణ చేయనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం ట్రిపుల్ఆర్ రైతులు పల్లెల పుష్పారెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్ రెడ్డి, చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, ఆవుల యాదయ్య, దోర్నాల రామచంద్రం, నీలకంఠ లింగస్వామి, ఇబ్రహీం, ఎడ్ల మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## పోతారంలో ముగిసిన బతుకమ్మ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని పోతారంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో తీరొక్క పూలతో గౌరమ్మను అలంకరించి బతుకమ్మను ఒకచోటకు పేర్చి పెద్ద ఎత్తున వేడుకలను జరుపుకున్నారు, అనంతరం బతుకమ్మ పాటలతో బతుకమ్మలను నెత్తి న పెట్టుకో నీ ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు,

## స్థానిక ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు సాధించాలి

మల్యాల , ప్రభాత వార్త




స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అధిక స్థానాలు విజయం సాధించాలని జడ్పిటిసి పాదం శివరాజ్ అన్నారు, శని వారం మల్యాల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వ హించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులదే గెలుపని,ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే హవా అని అన్నారు.స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు.అదేవిధంగా జడ్పిటీసీ స్థానాన్ని కూడా గెలుచుకుంటుందని తెలిపారు. టిక్కెట్లు ఎవరికి వచ్చిన కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. పార్టీ విజయానికి వెనుకంజ వేయకుండా పనిచేయాలని అన్నారు.పార్టీ కి వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. సంగని రవి, కొడదెల రాజన్న, బొట్ల ప్రసాద్ ,కేల్లేటి రమేష్, సామ మహిపాల్ . కట్కం లత. అవదుర్తి రమ.శక్తి కేంద్రం ఇంచార్జి లు,బూత్ కమిటీ అధ్యక్షులు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఆశావహులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## దామోదర్ రెడ్డి కి నివాళులర్పించిన చిరుమర్తి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 4**
మాజీ మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివదేహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గొప్ప నాయకులని,తనతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ బాధాతప్త హృదయంతో తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాజకీయపరంగా ఎన్ని పదవులు వచ్చినా ప్రజల సేవకు అంకితం కావడం ఆయన దగ్గర నేర్చుకున్నానని చిరుమర్తి లింగయ్య అన్నారు

# రుద్రంగి ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఫ్లెక్సీల ఏర్పాటు

**-రుద్రంగిలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు**

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు బీఆర్ఎస్, బిజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు మాట్లాడుతూ.. రుద్రంగి మండల కేంద్రంలో శనివారం జరుగుతున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో సందర్భంగాసీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల నిబంధన ప్రకారం కోడ్ అమలు ఉన్నప్పుడు పార్టీ పరమైన ఫ్లెక్సీలు పెట్టకూడదని తెలిసి కూడా కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే



అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. ఫ్లెక్సీలను తొలగించాలనిఅధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై అధికారులను వివరణ కోరగా ఫ్లెక్సీలను తొలగిస్తామన్నారు.

# అభివృద్ధి పేర ఆలయాన్ని మూసివేసేందుకు కుట్ర

**– రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

వేములవాడ, ప్రభాతవార్త:

పునర్నిర్మాణంలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరుతో ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని, ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. కాశీ, ఉజ్జయిని మహాంకాళి అమ్మవా ఆలయాల పునర్నిర్మాణంలో భక్తులకు దర్శనాలు నిలిపివేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బంద్ చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల సమాధులు ఉన్నాయా, మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ప్రశ్నించారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను వేరే చోటుకు తరలించాలని అన్నారు. బిజెపి పార్టీ ఎప్పుడూ ఆలయాల



అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాది మంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్, వేములవాడ రూరల్ బిజెపి నేతలు, కార్యకర్తలున్నారు.

## మల్యాలలో
# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ( ఆర్ఎస్ఎస్) రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు చెన్నమనేని ఆంజనేయ రావు,ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా సంఘచాలక్ మాననీయ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఉన్నతి కోసం ఎలాంటి స్వార్థం లేకుండా ఆర్ఎస్ఎస్ ఎంతో కృషి చేస్తుంది ఇందులో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. 1925లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ఐదు ఆరు మంది చిన్న పిల్లలతో సంఘాన్ని స్థాపించడం జరిగిందన్నారు. ఇలా స్థాపించిన సంఘం అనేక ఒడిదురుకులను ఎదుర్కొని, ఈ వంద సంవత్సరాల కాల వ్యవధిలో స్వయం సేవకుల కృషితో ఎన్నో విజయాలను సాధించిందని, ప్రస్తుతం సమాజంలో కూడా మార్పు దిశగా పంచ పరివర్తన కార్యక్రమాలను సంఘం కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కట్ట లింగంపేట, లింగంపేట గ్రామ స్వయం సేవకులు పాల్గొన్నారు.

# జెండా గద్దెలకు ముసుగేసిన అధికారులు

**-వార్త కథనానికి స్పందన**

ప్రభాతవార్త కొనరావుపేట:



ఎన్నికల కోడ్ కొండెక్కింది అని శీర్షికకు స్పందించిన అధికారులు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జెండా గద్దెలకు కోడ్ పాటించని అధికారులు అని ప్రభాతవార్త లో ప్రచురించగా అధికారులు స్పందించి జెండా గద్దెలకు ముసుగులు వేసిన అధికారులు ఎన్నికల కోడ్‌ను పగడ్బందీగా నిర్వహిస్తామని ఎంపీడీవో శంకర్ రెడ్డి తెలిపారు

# వేములవాడ వార్త

## చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా వేణుగోపాల్ రెడ్డి

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:



చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా ముత్యాల వేణుగోపాల్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి వైద్యాధికారిగా పనిచేస్తున్న సురేష్ విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో జిల్లా ఉన్నతాధికారులు సురేష్ పై చర్యలు చేపట్టారు. వైద్యాధికారి సురేష్ ను మానాల పిహెచ్ సి కి బదిలీ చేయడంతో ఆయన స్థానంలో గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డిని చందుర్తికి బదిలీ చేయగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో సబ్ సెంటర్ పరిధిలో గర్భిణీలకు, అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డికి ఆస్పత్రి సిబ్బంది స్వాగతం పలికారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**బిజెపి మండల ఇన్చార్జి మల్లికార్జున్**

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులు సత్తా చాటాలని చందుర్తి మండల బిజెపి పార్టీ ఇన్చార్జి రేగుల మల్లికార్జున్ అన్నారు, చందుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మొకిలే విజేందర్ అధ్యక్షతన శనివారం చందుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,నరేంద్రమోడీ, కేంద్రం ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ప్రజలలో తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ నాయకులు మర్రి మల్లేశం, పెరిక గంగరాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రత్నాకర్‌రావు జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలో మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 98 వ జయంతి వేడుకల్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక బి ఆర్ ఎస్ నాయ కులతో కలిసి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్ల డుతూ రత్నాకర్ రావు తన హయాంలో ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి ఉత్పత్తిపైనే కాకుండా సేఫ్టీ మీద ఎక్కువ దృష్టి సారించాలి

## సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకత మీదనే కాకుండా సేఫ్టీ మీద ఎక్కువ దృష్టి సారించాలని సిబిటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ప్యాడెపోయిన మిషనరీలను సరిగ్గా మెయింటెనెన్స్ చేయించాలని, పని ప్రదేశాలలో ఫైర్, పొగను అరికట్టాలని, కార్మికులకు ఇబ్బంది లేకుండా వెంటిలేటింగ్ ఉండేటట్టు చూసుకోవాలని, కార్మికులపై పని భారాన్ని ఒత్తిడిని లేకుండా జాగ్రత్త వహించాలని, సేఫ్టీపై దృష్టి సారిస్తూ ఉత్పత్తి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 2న సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3లో జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికున్ని సమయానికి హైదరాబాద్ ఓమెగా ఆసుపత్రికి పంపడం వల్ల కొంత వరకు ప్రమాదాన్ని అరికట్టినట్లుగా అభిప్రాయం వ్యక్తం చేశారు, ప్రమాద సమయంలో సహకరించిన తోటి కార్మికులకి అభినందనలు తెలిపారు. గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో కూడా సమయం వృథా చేయకుండా హైదరాబాద్‌కు రిఫర్ చేయడం వల్ల ప్రమాద తీవ్రత కాస్త తగ్గిందని, ఆపరేషన్ పూర్తి చేసుకుని చికిత్స పొందుతున్నాడు అంటే దానికి కారణం ఓసిపి3 కార్మికులు మానవతా దృక్పథంతో జాగ్రత్తగా గాయపడిన, కార్మికుడిని హాస్పిటల్ పంపించడమేనని అన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఇబ్బంది జరిగినా కూడా అందరూ సమష్టి కృషితో ఐక్యత చాటాలని, కాలయాపన చేయకుండా ధైర్యంతో తోటి కార్మికుని కాపాడుకునే విధంగా సహకరించిన కార్మికులకు అభినందనలు తెలిపారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొగ్గు గని కార్మికుల సంక్షేమం, జెబిసిసిఐకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. జెబిసిసిలో ఉన్న అన్ని కమిటీలలో ఐఎన్‌టియుసి ప్రతినిధులను చేర్చాలని కోరారు. దీని వల్ల బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని వారు పేర్కొన్నారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. వారి వెంట ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ సత్యజిత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్‌డి. చంద్రశేఖర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన వ్యక్తి రత్నాకర్ రావు సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;




కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పనిచేసిన వ్యక్తి రత్నాకర్ రావు అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుమాజీ మంత్రి వర్యులు జువ్వాడి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ..రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రత్నాకర్ రావు అంకితభావంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచారని,ఆయన చూపిన ప్రజాసేవా మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ బిల్డథాన్ 2025

ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అవకాశం

ఈనెల 13 లోగా నమోదు చేసుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దేశ వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో ఆరు నుండి పన్నెండవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత సమస్య పరిష్కారాన్ని ఉపయోగించుకోవడానికి కి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రదాన్ వికసిత్ భారత్ బిల్డథాన్ 2025 ను దేశవ్యాప్తంగా ఒక ఉద్యమంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా మన జిల్లా లోని అన్ని యాజమాన్య ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని ఉపాధ్యాయులు 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను మూడు నుండి ఏడుగురు విద్యార్థులను సమూహాలుగా చేసి వికసిత్ భారత్ బిల్డథన్ పోర్టల్ లో హెచ్ టి టి పి ఎస్ ://విబిబి . ఎం ఐ సి .జిఓ.వి.ఇన్ ద్వారా 13 అక్టోబర్ లోగా నమోదు చేసుకోవాలని 13 న ప్రత్యక్ష సమకాలీన ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఈ థీమ్స్ పై వివరణ చేసే పద్ధతి పై లైవ్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్ ఉంటుందని తెలిపారు వికసిత్ భారత్ బిల్డథాన్ లో ఆత్మనిర్బర్ భారత్ స్వావలంబన వ్యవస్థలు,సాధనాలు పరిష్కారాలను నిర్మించడంస్వదేశీ ఆలోచనలు, జ్ఞాన వ్యవస్థలు ఆవిష్కరణలను పెంపొందించడం స్థానిక ఉత్పత్తులు వనరులను ప్రోత్సహించడం సమృద్ధ భారత్ శ్రేయస్సు స్థిరమైన అభివృద్ధికి మార్గాలను సృష్టించడం వంటి ఇతి వృత్తాలను వివరించడం ఉపాధ్యాయులు విద్యార్థి బృందాలకు మార్గదర్శకాలు అందించడం రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సహాయం చేస్తూ థీమ్‌లను వివరించాలని విద్యార్థులు తమ ప్రాజెక్టులను నాలుగు ప్రధాన థీమ్‌లతో అర్థం చేసుకున్నారని సమలేఖనం చేసుకున్నారని నిర్ధారించుకోవడం స్థానిక సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం,ఆత్మనిర్బర్ భారత్, స్వదేశీ సమృద్ధి భారత్. ముఖ్య ఉద్దేశం విద్యార్థులు 612 తరగతుల నుండి 37 మంది సభ్యుల బృందంలో చేరి సృజనాత్మక ఆలోచనలను వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తూ నమూనాలను రూపొందించి విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రదర్శించే ఒక చిన్న వీడియోను 2 నిమిషాల కంటే తక్కువ తయారు చేసి పోర్టల్‌లో సమర్పించాలని ప్రిన్సిపాల్స్ ప్రధానోపాధ్యాయుల వికసిత్ భారత్ బిల్డథాన్ లో పాల్గొనడాన్ని ప్రోత్సహించాలని 612 తరగతుల విద్యార్థులలో బిల్డథాన్‌ను చురుకుగా ప్రచారం చేయాలని గడువులోగా అన్ని జట్లు అధికారిక పోర్టల్‌లో నమోదు చేసుకున్నారో లేదో నిర్ధారించుకోవాలన్నారు విద్యార్థులకు మౌలిక సదుపాయాలను జట్లు ప్రాజెక్టులను సిద్ధం చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని అందించాలన్నారు విద్యార్థులు తమ తుది ఎంట్రీలను అప్‌లోడ్ చేయడంలో మార్గనిర్దేశం చేసి చివరి రోజుకు ముందు విద్యార్థుల కార్యకలాపాలను నిర్వహించి బిల్డథాన్ థీమ్ ప్రకారం పాఠశాలలో 4 క్లబ్‌లను ప్రవేశపెట్టి పోటీలను నిర్వహించడం బిల్డథాన్ పోస్టర్‌లను ప్రదర్శించడం, ప్రింటెడ్ టీషర్టుల వంటి ఈవెంట్ బ్రాండెడ్ మర్చండైజ్‌ను ఉపయోగించడం విద్యార్థుల కోసం పరిశ్రమ నిపుణులను ఆహ్వానించి వర్క్‌షాప్ నిర్వహించాలని తెలిపారు

## ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేవేస్తాం

నరసింహులపేట సెప్టెంబర్4 ప్రభాత వార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ స్థానిక సంస్థలు ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి వార్డు సభ్యుల్లో బిజెపి జెండా ఎగిరివేయడం ఖాయమని ఆయన అన్నారు శనివారం మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారులకు వచ్చి ఇచ్చిన హామీలన్నింటిని విశ్వసించారన్నారు.

# మంథని వార్త

## బిజెపి మోర్చా అధ్యక్షుల నియామకం

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని మండలంలోని వివిధ కమిటీల మోర్చా అధ్యక్షుల నియామక పత్రాలను బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం అందజేశారు. బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఎలుక సదానందం, యువ మోర్చా మండల అధ్యక్షులుగా తోటపల్లి లక్ష్మణ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా బో సేల్లి మోనిక, ఓ బి సి మోర్చా అధ్యక్షులుగా రేపాక శంకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా కారెంగల రాజశేఖర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా సేనవేన సునీల్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులుగా ఎండి చాంద్ పాషా లను నియమిస్తూ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల బిజెపి అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు మోర్చా కమిటీల అధ్యక్షులు ఎటువంటి స్వార్థం లేకుండా ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం ఎక్లా స్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి పెరవేనా లింగయ్య యాదవ్,ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ ఎంపీటీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదానందం,గ్రామయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్ ,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మంథని మండల కోఆర్డినేటర్ పంచిక దేవేందర్, సీనియర్ నాయకులు బూడిద రంజిత్,మంథని కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల విస్తృతస్థాయి సమావేశం

తరిగొప్పుల, అక్టోబరు 4 ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో శనివారం స్థానిక ఎన్నికల విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థుల ఆశావహుల పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతీఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి చిలువేరు లింగం,తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, నాయకులు పద్మజా వెంకట్ రెడ్డి, జొన్నగోని సుదర్శన్, నూకల కృష్ణ మూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులనే గెలిపించండి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు**

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 4.



బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం గంగారపు భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు. మోకాళ్ళ మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను ఓడించి ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయ్యడలో గోరంగా విఫలమాయిందని, రైతులు పంటలు పండించుకోవడానికి కావలసిన యూరియానుసకాలంలో అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆదివాసీ ప్రజల పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా వారు సేద్యం చేసుకుంటున్నా భూములను ఆక్రమించుకుందని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా తిరిగి మరోసారి ప్రజలను మోసపుచ్చడానికి వస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ ఎంఎల్ నూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాకన్న,సూర్ణపాక రాంబాబు,పూనెం చిన్న లింగన్న,చింత కృష్ణ,రాంబాబు,స్వర్ణపాక రమేష్, సీమల చంద్రయ్య,మోకాళ్ళ సారయ్య, వాసం కన్నయ్య,లక్షీ ్మ సూరా పాషా, బిక్షం,పాశం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్.**

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 4.



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియమించే అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి,అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎక్కవ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడ ంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి ,స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 4.



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ ఐటీ శాఖమంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడం పట్ల ఇల్లందు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ విచారం వ్యక్తం చేశారు. మా కుటుంబానికి సన్నిహితులైన రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం. అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తూ దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు బయ్యారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎన్నో సామాజిక సేవలను అందించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారని,వారు మృతి చెందే వరకు, ఎంతోమంది పేదలకు సేవ చేసి ఆదుకున్నారని,రాంరెడ్డి బ్రదర్స్ అంటే తెలియని వారు ఉండరని, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రతిష్టలు ఉన్న గొప్ప నాయకులని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి గుగులోత్ కిషన్ నాయక్**

మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త , అక్టోబర్ 04:



విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు . శనివారం అనంతారం ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి అనిత అధ్యక్షతన వహించగా లో పూర్వ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందుతారని అన్నారు.. పూర్వ విద్యార్థిని కాడెం సింధు సారథ్యంలో ఈ కార్యక్రమం నాడు పనిచేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానియించారు హెచ్ఎం గా నాడు విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ అభివృద్ధికి అనేక సామాజిక కార్యక్రమాలు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి అనేక సేవలు అందించిన వారికి ప్రస్తుతం ఉన్న హెచ్ఎం జి అనిత గారికి రత్న కుమారి గారిని ఘనంగా సత్కరించడం జరిగింది అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గతంలో ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరూ కలిసి ఈరోజు గురువులను గుర్తుంచుకొని ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ సమాజానికి దిక్సూచి అని ఇది ఐక్యత ఈ సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని చిన్నతనంలో 5వ తరగతిలో చదువు చెప్పిన గురువులను గుర్తించి ఈరోజు అందరూ పిల్లలు కలిసి ఘనంగా సత్కరించడం అభినందనీయం ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింధుజ కృష్ణవేణి యమునా కళ్యాణి సౌజన్య స్వప్న నాగమణి యమునా హేమలత రజిత రాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ అనుష సురేష్ రమ్యశ్రీ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఆటపాటలతో విందు భోజనాలతో ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించి ఘనంగా నిర్వహించారు.

## శరన్నవరాత్రి ముగింపు ఉత్సవాలు

ఆశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్4

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అశ్వాపురం మండలం మొండికుంట రాజీవ్ స్ట్రీట్ లో రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు నవరాత్రులు పూజలందుకొని ఊరేగింపుగా గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ భక్తుల నీరాజనాలు అందుకుని నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం ముందు భక్తులు అంగరంగ వైభవంగాభక్తులు నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగనంపారుఅమ్మవారికి ఈ నవరాత్రుల సందర్భంగా అలంకరించిన చీరలను వేలం కార్యక్రమం నిర్వహించారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్ ప్రభాతవార్త ,అక్టోబర్ 04.



స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందుశనివారం నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ దగ్గర నుండి పదహారేళ్ల వయసు వరకు అందరికీ టీకాలు సకాలంలో అందించాలని తెలిపినారు అలాగే వ్యాక్సిన్ లను కోల్డ్ చైన్ సిస్టం మెయింటెన్ చేయాలని సిస్టర్ లకు తెలియజేయడం జరిగినది వ్యాక్సిన్లు తగు మోతాదుల్లో ఇవ్వాలని ఇచ్చేటప్పుడు కరెక్టు పద్ధతిలో వేయాలని వేసిన తర్వాత ఒక అరగంట అబ్జర్వేషన్ చేసి మరల ఎప్పుడు రావాలో వ్యాక్సిన్ తారీకును తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరినారు అలాగే వ్యాక్సిన్ వేసిన వెంటనే తల్లిపాలను ఇవ్వకూడదని ఒక అరగంట తర్వాత ఇవ్వాలని కోరినారు వ్యాక్సిన్లు ఏఏ వ్యాధులకు వేస్తున్నాము ఆ విషయాలు తల్లిదండ్రులకు చెప్పాలి వ్యాక్సిన్ వేసిన దగ్గర చేయి వేసి రుద్దటం చేయొద్దని తల్లిదండ్రులకు చెప్పాలి జ్వరం కానీ వస్తే పారాసెటమాల్ సిరప్ త్రాగించాలని కోరినారుఈ వ్యాక్సిన్లు రిఫ్రిజిరేటర్ లో ఒక క్రమ పద్ధతిలో అమర్చాలని కోరినారు వ్యాక్సిన్లు పాడవకుండా వాటి వాటి స్థానాలలో భద్రపరచాలని కోరినారు వ్యాక్సిన్ తీసినప్పుడు ఐస్ ప్యాక్ మీదనే ఉంచాలని బల్ల మీద గాని పక్కకు కానీ పెట్టకూడదు వేడి తగిలినప్పుడు వ్యాక్సిన్ పాడవుతుంది కాబట్టి చల్లగా ఉండే ఐస్ ప్యాక్ మీదనే ఉంచాలని తెలిపినారు అన్ని వ్యాక్సిన్లు తప్పకుండా పిల్లలకు వేసి ప్రాణాంతక జబ్బుల నుండి కాపాడాలని కోరినారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం అరుణ నర్సింగ్ ఆఫీసర్ ముత్యాలమ్మ ట్రైని ఏఎన్ఎంలు ఆశాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అన్ని పార్టీలు ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

**- మణుగూరు ఎంపీడీవో టీ.శ్రీనివాసరావు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్04 :

అన్ని రకాల పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు



సహకరించాలని,ఎన్నికల ప్రక్రియలో ఏ రకమైన ఉల్లంఘనలు చేసినా కఠిన చర్యలు ఉంటాయని,ఇప్పటికే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) అమలులోకి వచ్చిందని మణుగూరు ఎంపీడీవో టీ.శ్రీనివాసరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో స్వేచ్ఛ,నిష్పక్షపాతం,శాంతియుతంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా సరే ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తొలుత ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించి అవసరమన మార్గదరశకాలు అందజేశారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, తహసీల్దార్ అద్దంకి నరేష్, మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎంఈవో స్వర్ణజ్యోతి, డీటీలు రాజేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

అశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్4

ఈనెల 4 నుండి 12 వరకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ స్లోగన్ లో భాగంగా శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్ ఆధ్వర్యంలో రిజర్వు మరియు సివిల్ పోలీసు అధికారులు వారి జీవితంలో ఎదుర్కొనే ఆందోళన నిరాశ మానసిక స్థితిగతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# వెళ్లిరావమ్మా.. బతుకమ్మ..సల్లంగ చూడమ్మ గౌరమ్మ

## బతుకమ్మతో మహిళలు

రుద్రంగి ప్రభాతవార్త:





రుద్రంగి మండల కేంద్రంలో శనివారం రోజున సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఆడ బిడ్డలుతీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి, పాటలకు పాదం కలిపారు. వెళ్ళిరా బతుకమ్మ... మళ్ళీ రావమ్మ... అంటు మహిళలు పాటలు పాడగా యువకులు కోలాటం ఆడుతు సందడి చేశారు. ఎంగిలిపూలతో మొదలైన వేడుకలు సద్దులతో ముగిశాయి. అంత పూల వనంగా మారిపోయింది. రుద్రంగి గ్రామానికి చెందిన కిష్టరావుపల్లె, తెనుగుపల్లేకు చెందిన ఆబిడ్డలు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బతుకఘ్మాట్ వద్ద అంబరాన్నంటిన సంబరాలు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా సద్దుబతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పూలతో పూజించే బతుకమ్మ సంబురాలు ఆనందోత్స వాల ప్రారంభంలోమధ్య వేడుకలు అంబరాన్నంటాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండకేంద్రమైన. బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండలంలో బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతోజరుపుకున్నారు. బతుకమ్మ పండుగ కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఫ్లడ్‌లైట్ల వెలుతుర్ల మద్య మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తుతరలివచ్చి బతుకమ్మ ఆడుతూ పాటలు పాడారు. బతుకమ్మ... బతుకఉమ్మయ్యాలో.. బంగారు బతుకమ్మ.. ఉయ్యాలో.. తంగేడి పూలతో ఉయ్యాలో..చక్కంగా చేతిమి ఉయ్యాలో... అక్కచెల్లెల్లను ఉయ్యాలో... ఒక్కూరికిచ్చిరిఉయ్యాలో... అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. లక్షీ ్మ దేవితోసమానంగా బతుకమ్మను కొలుస్తూ పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటుతొమ్మిది వాయినాలను తయారు చేసి బతుకమ్మకు నైవేద్యం పెడుతారు. చివరి రోజున బతుకమ్మకు ఇష్టమైన పెసరపిండి లడ్డూలు, పాల లడ్డూలు, కొబ్బరి లడ్డూలు నైవేద్యంగా పెట్టి సమర్పిస్తారు. మహిళలు బతుకమ్మ ఆడిసద్దుల బతుకమ్మతో వీడ్కోలు పలుకుతారు. విద్యుత్ వెలుగుమద్య బతుకమ్మను అచ్చాయకుంట నీటిలో నిమజ్జనం చేస్తారు. పెద్ద ఎత్తున మహిళలు, యువతులు పాల్గొని సద్దుబతుకమ్మ పిండి వంటలను పంచుకున్నారు. అలాగే ప్రధాన కూడళ్ళ మద్య అందంగా తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఆడిచివరకు బతుకమ్మ ఘాట్ వద్దకు కుటుం బాలతో సహ తరలి వచ్చిబతుకమ్మ వేడుకలను జరుపు కున్నారు. మహిళలు బతు కమ్మలను తీసుకుని చెరువు వద్దకు చేరుకుని బతుకమ్మ అడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎం సి చెలుకల తిరు పతి, మాజీ ఎంపీపీ గంగం స్వరూ పరాణి మహేశ్ ,మాజీ జెడ్పీ టీసి గట్ల మినయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, మాజీఉప సర్పంచ్ బైర గంగ మల్లయ్య, మాజీ ఎంపీ టీసీలు మంచె లావర్యాజేశం, చెప్యాల రవళి సంజీవ్, నాయకులు గడ్డం శ్రీనివాస్, దయ్యాల కమలాకర్, కేసిరెడ్డి నర్సా రెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, గంగం మహేశ్ రెడ్డి, మాజీ వార్డుమెంబర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### రుద్రంగి సొంత గ్రామం బతుకమ్మ వేడుకల్లో

### ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ రాష్ట్రానిదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తన సొంత గ్రామం రుద్రంగి అయినా అచ్చాయకుంట చెరువు మానేరు తీరంలో!!శనివారం





ఘనంగాబంగారు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. బతుకమ్మ పేరిట చేపట్టిన వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడారు మన సంస్కృతి సాంప్రదాయాలను ఇలాగే కొనసాగించాలని కోరారు. మండల పరిధిలోని ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అలాగే అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రుద్రంగి మండల అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తమను సంప్రదించాలని సూచించారు. అచ్చాయకుంట తీరం రంగు రంగు బతుకమ్మలతో సింగిండిని తలపించింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆట పాటలతో హోరెత్తింది.

# చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిపై వేటు

**-మానాల పీహెచ్‌సికి బదిలీ**

**వార్త కథనానికి స్పందన**

చందుర్తి అక్టోబర్ 4 ప్రభాతవార్త:




ఇష్టానుసారంగా విధుల్లోకి
ప్రభుత్వ వైద్య సిబ్బంది
రెండు రోజులుగా డాక్టర్ సీటు ఖాళీ ... ఇబ్బంది పడుతున్న రోగులు
జిల్లా కలెక్టర్ బదిలీతో గాడి తప్పిన సమయపాలన

చందుర్తి ప్రాథమిక వైద్యాధికారి సమయపాలన పాటించకపోవడంతో పాటు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో ఇష్టానుసారంగా విధుల్లోకి ప్రభుత్వం వైద్య సిబ్బంది" రెండు రోజులుగా డాక్టర్ సీటు ఖాళీ.... ఇబ్బంది పడుతున్న రోగులు.... అనే వార్త కథనం ఈనెల 1వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ జిల్లా ఎడిషన్ లో ప్రచురణ కాగా స్పందించిన జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ చందుర్తి వైద్యాధికారి సురేష్ పై వేటు వేశారు. చందుర్తి వైద్యాధికారి సురేష్ ను రుద్రంగి మండలం మానాల ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. గ్రామీణ ప్రాంత నిరుపేదలకు వైద్య సేవలు అందిం చవలసిన ప్రభుత్వ వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వార్త కథనం ప్రచురణమైంది. సురేష్ మానాలకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డికి చందుర్తి పీహెచ్ సి బాధ్యతలు అప్పగించారు.

# నూతన డీజీపీని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ నూతన డీజీపీగా నియమిత్కులెన శివధర్ రెడ్డిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శని వారం మర్యాద పూ ర్వకంగా కలిశారు. హైదరా బాద్‌లోని డీజీపీ కార్యాలయంలో పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట వి జయ రమణా రావు నూతన డీజీపీ శివధర్ రెడ్డిని కలిసి పూలబొకే అందజేసి, శాలు వా కప్పి సన్మానించి, శుభా కాంక్షలు తెలిపారు.

# అందరి చూపు.. ఎనిమిది నాడే

### ఎన్నికలు నిర్వహిస్తారా..లేదా..?

### స్థానిక సంస్థల ఎన్నికల కోసం అభ్యర్థుల పాట్లు ఆశావదుల రాతలు మారే నా?

ప్రభాతవార్త కొనరావుపేట:

అందరి చూపు ఈనెల 8 ని ఉత్కంఠంగాఎదురుచూస్తున్నారు ఆశావాదుల రాతలు మారుతుందో అని ఎదురుచూస్తున్నారురాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని జీఓ 9ని విడుదల చేసింది. రాజ్యాంగ బద్దంగా రిజర్వేషన్లు కల్పించ లేదంటూ కొందరు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం గవర్నర్ వద్ద అసెంబ్లీ ఆమోదించిన బిల్లు పెండింగ్ లో ఉంటే జీఓను ఎలా విడుదచేస్తారంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. గవర్నర్ ను ఒప్పించి రాజ్యాంగ బద్దంగా రిజర్వేషన్లు కల్పించాలంటూ హై కోర్టు ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. దీంతో ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా లేదా అంటూప్రశ్నించుకోవడం చర్చనీయాంశమైంది. ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అనేది ఈ నెల 8వ తేదీన తేలుతుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికల కోసంఅన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఎన్నికల కోసం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించింది. ఎన్నికలు నిర్వహిం చేందుకు సిబ్బందిని అన్ని విధాలుగా సమాయత్తంస్థానిక సంస్థల ఎన్నికలపై జోరందుకున్న చర్చలు..ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాలు, మండలాల్లో ఎన్నికలపై చర్చలు జోరందుకున్నాయి. రాజకీయ రంగుల ప్రపంచం మోజులో చిక్కుకుపోయి, తమ జీవితాలను సర్వనాశనంచేసుకుంటున్నారు. కేవలం పదవి కోసం తమ ఆస్తులను సైతం అమ్మి ఎన్నికల్లో గెలవాలనే సంకల్పంతో పీకల్లోతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కేవలం హెదా కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్షలు, కోట్లు ఖర్చు పెట్టి ఆర్థికంగా చితికిపోతున్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎందరో నాయకులు రాజకీయ ఊబిలో కూరుకుపోయి లోలోన కుమిలిపోతున్నారు. స్థానిక సంస్థల పదవులు అయిన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవుల నుంచి వచ్చే ఆదాయం నామమాత్రం. కానీ, అధికారం, హెదా దర్పం కోసం నాయకులు చేసే ఖర్చులు మాత్రం తడిసి మోపెడవుతున్నాయి. ఎన్నికల్లో కోట్లు ఖర్చు చేసేందుకు వెనుకాడకపోవడం, గెలిచినా




హెదా తగ్గకుండా చూసుకోవడం కోసం నిత్యం భారీగా భ ఖర్చు పెట్టాల్సి వస్తుందిఓటు కోసం పాట్లు.. డబ్బులు లేకుంటే గెలవడం కష్టం..తాజాగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం జోరందుకున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఓట్ల కోసం పాట్లు పడుతున్నారు. ఓ వైపు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఏ గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ ఏ సామాజికవర్గానికి రిజర్వు అయ్యిందో తేలడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. దసరా పండుగ సందర్భంగా ఓట్ల కోసం అభ్యర్థులు ఓటర్ల ఇంటికి పరుగులు పెడుతూ పండగకు వారికి కావలసిన ఏర్పాట్లు చేశారు. విందు, వినోదాల కోసం డబ్బులు బారీ గానే ఖర్చు చేసుకున్నారు. ఇంత ఖర్చు చేసిన కూడా ఈ నెల 8వ తేదీన హై కోర్టు ఇచ్చే తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. ఇక నిజమైన ప్రజాస్వామ్యం నిలబడా లంటే. నాయకులు ప్రలోభాలకు గురి చేయకుండా ఓట్లు అడగాలి. ఓటర్లు నోటుకుఆశపడకుండా తమ ప్రాంత అభివద్ధికి ఓటు వేయాలి. ఈ ఆలోచనా విధానాలు మారినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వస్తుంది, ప్రాంతం, గ్రామం అభివృద్ధి చెందుతుంది. ఓటును అమ్ముకుంటే అభివద్ధి కావాలని అడిగే హక్కు కూడా కోల్పోతారు. నాయకులు కూడా డబ్బులు పంచకుండా ఓట్లడగాలి. కానీ నాయకులే ముందుగా ఓటర్లనుప్రలోభపెడుతున్నారు. డబ్బులు ఇచ్చి ఓట్లడిగే సంస్కృతి మారాలి.